بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి 5
సంచిక 46
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

12 నవంబర్ 2020, 25 రబీఉల్ అవ్వల్ 1442, 12 నవ్వత్ 1399.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا حُیِّیۡتُمۡ بِتَحِیَّۃٍ
فَحَیُّوۡا بِاَحۡسَنَ مِنۡهَاۤ اَوۡ رُدُّوۡهَا ؕ
اِنَّ اللّٰہَ کَانَ عَلٰی کُلِّ شَیۡءٍ حَسِیۡبًا

అనువాదం: ఒకవేళ ఎవరైన నీకు స్నేహ పూర్వకముగా ఏదేని వస్తువును బహుకరించినచో అందుకు ప్రతి ఫలముగా అంతకు మించిన ఉత్తమమైన దానిని బహుకరించుము లేదా అందుకు సమానమైన దానినైన బహుకరించుము. నిశ్చయముగా అల్లాహ్ ప్రతి వస్తువును పరిగణములోకి తీసుకొనును. (నిసా: 87)

## రద్దుచేయబడిన, దుషించబడిన సిద్ధాంతాలను పూర్తిగా వీడనంత వరకు, ఆచరణలో కూడ హేయమైనవి వీడనంత వరకు మానవుడు స్వచ్ఛమైన వాడు కాలేడు.

### ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

వల్ అసర్ అధ్యాయములో రెండు పరంపరలను గూర్చి తెలియజేయడం జరిగింది. ఒకటి సన్నిహితులు మరియు విశ్వాసుల పరంపర. రెండవది అవిశ్వాసులు, ద్రోహుల పరంపర. అందుకే ఇన్నల్ ఇన్సాన లఫి కుస్ర్ (అసర్ :3) అని తెలుపడం జరిగింది. రెండవ పరంపరను ఇల్లల్లజీనా ఆమను వ ఆమను స్వాలిహాతి అని పేర్కొనడం జరిగింది. (అసర్:4)అనగా ఒక వర్గము నష్టపోవునది, వారు విశ్వసించరు, సత్కార్యములు చేయరు, కావున నష్టపోవు వర్గీయులు అవిశ్వాసులుగా, సత్కార్యరహితులుగా ఉంటారని అర్థమవుతుంది. ఒప్పందము అనే పదము ఎక్కడ ఎలాంటి తగవు, గొడవలకు చోటు ఇవ్వని ప్రదేశంలోనే వాడుతారు. అందుకే రద్దుచేయబడిన, దుషించబడిన సిద్ధాంతాలను పూర్తిగా వీడనంత వరకు, ఆచరణలో కూడ హేయమైనవి వీడనంత వరకు మానవుడు స్వచ్ఛమైన వాడు కాలేడు. ముత్తఖి అనే పదం ఇత్తిఆల్ వర్గం నుండి వెలువడుతుంది. పైగా ఇది కఠోరదీక్షను తెలియజేయుటకు వస్తుంది. అనగా ముత్తఖి నిష్టాపరుడిగా మారుటకు కఠోరమైన దీక్షను అవలంభించ వలసి ఉంటుంది. ఆ స్థితిలో మానవుడి మనస్సు మంచి చెడులతో పోరాడు స్థితిలో ఉంటుంది. జంతువుల వలే జీవించునప్పుడు మనోవాంచలకు బానిసగా జీవించు వాడగును. ఆ తరువాత కఠోర దీక్షను అవలంభించి మనస్సుపై ఆధిక్యతను సాధించినచో సంతృప్తిపొందిన ఆత్మ స్థాయిని చేరుతుంది. నిష్టాపరుడు అమ్మార స్థాయి నుండి బయట పడి లవ్వామా స్థాయికి చేరుకొనును. అందుకే నిష్టాపరులు నమాజ్‌ను నిలబెడుతారు అని పేర్కొనడం జరుగుతుంది. మొత్తానికి ఇందులో కూడ ఒక రకమైన పోరాటం ఉంటుంది. పరిపరి విధాల ఆలోచనలు, భ్రమలు వచ్చి మానవుడిని అతలాకుతలం చేస్తాయి. అయినా కూడ మానవుడు వాటికి బయపడడు. ఈ ఆలోచనలు అతనిని దారి మళ్ళించవు. అతడు పదే పదే అల్లాహ్ సహాయ సహకారాలను యాచిస్తాడు. దేవుని ఆస్థానంలో అరుస్తాడు, ఏడుస్తాడు. చివరికి అతడు తన మనస్సుపై ఆధిక్యతను సాధిస్తాడు. అదే విధముగా డబ్బు ఖర్చు చేయునప్పుడు షైతాన్ అడ్డుకొంటుంది. అనవసర ఖర్చులు, దైవ మార్గంలో చేయు ఖర్చులు రెండు ఒకటే అనే భ్రమలో పడేస్తుంది. వాస్తవానికి రెండింటిలో భూమ్యాకాశాల మధ్య ఉన్నంత వ్యత్యాసం గలదు. వృధా ఖర్చులు చేయువారు తన ధనమును నాశనం చేసుకుంటారు. కాని దైవ మార్గంలో ఖర్చు చేయు వారు తిరిగి ఆ ధనాన్ని పొందుతారు. వారు చేసిన ఖర్చుకు అధికముగా పొందుతారు. అందుకే మిమ్మా రజక్‌నాహుం యున్‌ఫికూన్ అని అన్నారు.

### ఈ సమాజపు రెండవ భాగం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వర్గం అవుతుంది.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి. “ అల్లాహ్ తాలా ఆశించిన దంతయు కేవలం రెండు యుగాలలోనే పూర్తి కావలసి యుండెను. ఒకటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుగంలో, మరొకటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యుగంలో. అనగా ఒక యుగంలో ఖుర్ఆన్ మరియు స్వచ్ఛమైన బోధనలు అవతరించినప్పటికి తరువాత వచ్చిన ఆందోళన కాలంలో అవి మసకబారి పోయినవి. కావున ఆ మసకను మసీహ్ కాలంలోనే దూరం చేయబడునని నిర్ధారించ బడింది. కావున ముందుగా తెల్పబడినట్లు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి ముందున్న సమాజీకులను అనగా అనుచర వర్గీయుల (రజి) సమాజంను పరిశుద్దులను చేసిరి. అంతేగాకా**లమ్మ యల్‌హఖు బిహిం** అని తెలుపబడినటు వంటి రానున్న మరొక గొప్ప సమాజంను కూడ పరిశుద్ధులుగా చేయవలసి యుండెను. ఈ విధముగా అల్లాహ్ తాలా ఈ ధర్మమును అందోళనల కాలంలో కూడ వృధా కానివ్వనని పైగా రాబోవు కాలంలో ఖుర్ఆన్ విజ్ఞానములను బహిర్గతం చేయుదునని శుభవార్తనిచ్చెను. రాబోవు మసీహ్ ఖుర్ఆన్ అవగాహనను, వివేకములను కలిగి ఉండునని, ఖుర్ఆన్ అవగాహన లేకపోవడం వలన ప్రజలలో ఏర్పడిన తప్పుడు సిద్ధాంతాలను కేవలం ఖుర్ఆన్ సూక్తుల ద్వార ఖండిస్తూ ప్రజల తప్పిదములను వారికి తెలియజేస్తూ వారిని హెచ్చరించునని, ఆసర్‌లో వారిని గూర్చి ఒక విశిష్టతను పేర్కొనబడి యున్నది. ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వము మరణించిరి. అతడు మరణించినను, లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా?. వెనుకకు మరలినవాడు అల్లాహుకు ఎన్నడు ఎట్టి నష్టము కల్గించలేడు. కృతజ్ఞతా బద్దులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును).

హజ్రత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయవలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయవలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహిం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు. **( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**

హజ్రత్ ఫజాలా (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజ్‌లో దుఆ చేయుచుండగా వినెను. అతడు అల్లాహ్ తాలాను సుత్తించలేదు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపలేదు. ఈ విషయమై వారు (స) ఇట్లు తెల్పిరి: అతడు తొందర పడినాడు, సరైన పద్దతిలో దుఆ చేయలేదు. వారు (స) ఆ వ్యక్తిని తమ వద్దకు తీసుకొని, మీలో ఎవరైన నమాజ్‌లో దుఆ చేయుచున్నచో ముందుగా అల్లాహ్‌ను సుత్తించుము. ఆ తరువాత ప్రవక్తపై దురూద్ పంపుము. ఆ తరువాత తమ కోరికాను సారం దుఆలు చేసుకొనుము. **(అబూ దావూద్, కితాబు స్వాలాతు, బాబ్ దుఆ)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## దైవాభిమానం, ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానం వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవిత చరిత్ర.

ఖుర్‌ఆన్ కరీం అధ్యాయనము మరియు పరిశీలన వారి అలైహిస్సలాం నైజంలోనే ఉన్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పరిస్థితిని గూర్చి ప్రస్తావిస్తూ హజ్రత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫాని గారు ఇలా తెల్పినారు. " వారు (అ) దైవారాధన, దైవ స్మరణ మరియు ఖుర్‌ఆన్ పారాయణం ఎక్కువగా చేసేవారు. వారికి అటుఇటు తిరుగుతూ పఠించే అలవాటు ఉండేది. వాస్తవం తెలియని అనేక మంది వారి ఈ అలవాటుపై అవహేళన చేసేవారు. ఖుర్‌ఆన్ పారాయణం నిశిత పరిశీలన మరియు పరిశోధన అలవాటు అధికముగా ఉండేది. ఖాన్ బహాదుర్ మిర్జా సుల్తాన్ అహ్మద్ సాహెబ్ ఇలా తెల్పినారు. వారి (అ) వద్ద ఒక ఖుర్‌ఆన్ ఉండేది. వారు దానిని పఠించి దానిలో గుర్తులు పెట్టేవారు. వారి కథనమేమిటనగా " నిస్సందేహముగా దానిని సుమారు పదివేల సార్లు అయినా పఠించి ఉంటారని " నా అభిప్రాయం. ఖుర్‌ఆన్ కరీం పట్ల గల ఈ రకమైన శ్రద్ధ, ఆసక్తి తో వారికి అల్లాహ్ గ్రంథముపై గల ప్రేమాభిమానాలను దానిపై గల మక్కువను తెలియజేస్తుంది. వారి పారాయణం, అధ్యాయనమే వారిలో ఖుర్‌ఆన్ యొక్క మహోన్నతమై వైభవాన్ని చాటుటకు ప్రేరేపించినాయి. మరియు వీటి ఫలితముగానే అల్లాహ్ తాలా వారికి ఖుర్‌ఆన్ విజ్ఞాన సాగరాన్ని అందించినాడు. " (హయాతే అహ్మద్ సంపుటి 1, రెండవ భాగం పుట 172-173)

ఒకసారి ఒక సంఘటన జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పల్లకిలో ఖాదియన్ నుండి బటాలకు వెళ్ళుచున్నారు. పల్లకిలో ఈ ప్రయాణ సమయం సుమారు ఐదు గంటలు. ఖాదియాన్ నుండి బయటికి రాగనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ చిరు ఖుర్‌ఆన్ షరీఫ్‌ను తీసి సూరహ్ ఫాతిహాను పఠించడం మొదలు పెట్టినారు. ఇలా ఐదు గంటల పాటు ఒకే సూరహాను చాలా విలీనమై పఠించసాగినారు. (సీరత్ తయ్యబహ్ పుట 11-12, సీరతుల్ మహ్దీ సంపుటి1, భాగం 2, పుట 395).

ఖుర్‌ఆన్ కరీం యొక్క సద్గుణాలను వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పద్యంలో ఇలా వ్రాసినారు.

" నూరే ఫుర్‌ఖాఁ హై జో సబ్ నూరోఁ సే అజ్‌లా నిక్‌లా,  
పాక్ హై వో జిస్‌సే యే అన్వార్‌కా దరియా నిక్‌లా,  
హఖ్ కి తోహీద్ కా ముర్ఝాహి చలా థా పౌదా,  
నా గహాఁ ఘైబ్‌సే ఏ చష్మయే అస్ఫా నిక్‌లా,  
యా ఇలాహి తేరా ఫుర్‌ఖాఁ హై కే ఎక్ ఆలం హై,  
జో జరూరీ థా వో సబ్ ఇస్‌మే మోహయ్యా నిక్‌లా."

అనగా అల్లాహ్ అంతిమ గ్రంథము ఖుర్‌ఆన్ యొక్క కాంతి ఇతర అన్ని కాంతుల కంటే ప్రత్యేకమైనదిగా కనిపిస్తున్నది. ఈ కాంతుల నది వెలువడిన వారు పావనులు, పవిత్రులు. సత్య మార్గము నిజదైవ కాంతి నశించిపోయే కాలం ఆసన్నమైనప్పుడు అనుకోకుండానే రహస్య ప్రాంతము నుండి ఈ పరిశుద్ధ చెలిమ ప్రారంభమైంది. ఓ నా దైవమా! నీ గ్రంథమే ఒక విశ్వము వంటింది. మానవునికి అవసరమైన విషయాలన్ని అందులో ఇముడింప జేయబడ్డాయి.

వారు (అ) కి ఖుర్‌ఆన్ తో ఎంతగా ప్రేమాభిమానలు ఉండే వనగా ఖుర్‌ఆన్ పారాయణంతోనే వారి తల నోప్పి తగ్గిపోయేది. కావున సీరతుల్ మహ్దిలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా పేర్కొన్నారు. " నాతో డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గారు ఇలా అన్నారు. వారు హుస్సేన్ అనే రోమ్ రాయభారి ఖాదియాన్ వచ్చిన రోజు మఘ్‌రిబ్ నమాజ్ తరువాత హుజూర్ (అ) మస్జిద్ ముబారక్‌లోని మెంబర్ (ఇమాం మిద్దే)పై ఆసీనులై ఉన్నారు. ఇంతలోనే వారికి తలనొప్పి మొదలైనది. అప్పుడు వారు ఆ మిద్దే నుండి క్రిందికి దిగి నేలపై తలవాల్చు కున్నారు. కొందరు హుజూర్ గారి పవిత్ర శరీరానికి మర్దన చేయుచుండిరి. కాని హుజూర్ (అ) అందరిని వారించిరి. అనేక మంది స్నేహితులు అక్కడి నుండి వెళ్ళిపోయాక వారు (అ) మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ సియాల్‌కోట్ ను ఖుర్‌ఆన్ చదువి వినిపించ మన్నారు. మౌల్వీ గారు చాలా సేపు మధుర స్వరంతో పఠించిరి. అప్పుడు వారి(అ) తల నొప్పి దూరమైపోయినది."(సీరతుల్ మహ్దీ సంపుటి1,పుట 439)

ఖుర్‌ఆన్ పారాయాణం మధుర స్వరంతో ఎప్పుడు విన్నా హుజూర్ (అ) కన్నుల నుండి కన్నీరు కారుతుండేది. వారి (అ) ప్రత్యేక అనుచరులు, గొప్ప సహచరులు, బదర్ వార పత్రిక మాజి ఎడిటర్ మరియు అమెరికా ప్రథమ ముబల్లిఘ్ అయిన హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖుర్‌ఆన్ ప్రేమాభిమానలకు ప్రత్యక్ష సాక్షి . కనుక వారు ఇలా తెల్పుచున్నారు.

"ఒకసారి వారు (అ) యువకులతో విహారానికి వెళ్ళుచున్నారు. ఆ రోజుల్లోనే హజీపూర్ వాసి అయిన హాజి హబీబుర్రహ్మాన్ గారి అల్లుడు ఖాదియాన్ వచ్చెను. వారు (అ) ఖుర్‌ఆన్ షరీఫ్‌ను చాలా మధురముగా పఠిస్తారని ఒకరు హుజూర్ (అ) నకు తెల్పిరి. హజ్రత్ గారు దారిలో ఒకవైపు నిలబడి కొంత ఖుర్‌ఆన్ పఠణమును వినిపించమని అన్నారు. అప్పుడు వారు ఖుర్‌ఆన్ వినిపించారు. అప్పుడు వారి (అ) కన్నులలో కన్నీరు రావడంను నేను గమనించినాను. అయితే హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం గారిని అమితముగా ప్రేమించినప్పటికి వారు మరణించినప్పుడు కూడ హుజూర్ (అ) దు:ఖించలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా తక్కువగా దు:ఖించేవారనుటలో సందేహం లేదు. మరియు వారికి చాలా నిగ్రహం ఉండేది. అయితే ఎప్పుడైనా వారు (అ) రోధిస్తే కేవలం వారి కన్నులు కనీటి మాత్రమే నిండిపోయేవి తప్ప అంతకు మించి ఏడువడం ఎప్పుడు చూడలేదు." (సీరతుల్ మహ్దీ సంపుటి 1, పుట 393-394)

ఖుర్‌ఆన్‌పై ప్రేమాభిమానలపై వారి (అ) దాని సేవ చేయాలనే ఆకాంక్షకూడ చాలా మెండుగా ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకవైపు తమజీవితాంతం ఖుర్‌ఆన్‌ను ప్రేమిస్తూ దానిపై నడుచుకుంటూనే మరోవైపు అనిర్వచనీయమైన సాటిలేని ఖుర్‌ఆన్ సేవలందిచారు. అందువలనే వారిని విశ్వసించేవారిని కూడ ఖుర్‌ఆన్ సేవ చేయాలని ఉపదేశించేవారు. వారిలో ఆ స్ఫూర్తిని నింపాలని వారు నిత్యం కృషి చేసేవారు. ఇదే విషయాన్ని వారు తమ యొక్క ఫార్సి పద్యములో ఇలా తెల్పుచున్నారు.

" ఏ బె ఖబర్ బ ఖిద్మత్ ఖుర్‌ఆన్ ఖమర్ బ బంద్,  
జాఁ పేష్తర్ బ బాంగ్ బర్ ఆఁ యద్ ఫలాఁ నుమా నింద్."

అనగా ఓ అజ్ఞాని! ఫలాన వ్యక్తి ఇప్పుడు ఈ ప్రపంచములో లేదనే వార్తను వినక ముందే ఖుర్‌ఆన్ సేవకై సిద్ధముకండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమను విశ్వసించేవారు ఖుర్‌ఆన్ సేవ చేసేవారు కావాలని ఎవరిని ప్రేమించనంతగా ఖుర్‌ఆన్‌ను ప్రేమించాలని ఆకాంక్షించేవారు. మరియు అందుకు సంబంధించిన పద్ధతులను ఆచరించి చూపినారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే ముందు ఇస్లాం సమాజంలో అనేక మంది ఖుర్‌ఆన్ ప్రేమికులు ఖుర్‌ఆన్‌కు వివరణలు వ్రాయువారు జన్మించినప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంటి ఖుర్‌ఆన్ ప్రేమికులు ఎవరు ఉండరు. ఖుర్‌ఆన్ కరీం ఉపకారాలు గొప్పతనాన్ని స్వయముగా అల్లాహ్ తాలాయే వారి (అ)కి నేర్పినారు. మరియు సత్య రహస్యాలను విజ్ఞానాలను వారికి అందించినాడు.

వారు (అ) తమ రచనల్లోను, ఉపన్యాసములోను తనకు దైవ ప్రసాదిత ఖుర్‌ఆన్ పరిజ్ఞానము ఉన్నదని అనేక సార్లు ఇస్లాం పండితులకు తెల్పి, అదే నా సత్యానికి నిదర్శనమని తెల్పినారు. కావున హుజూర్ (అ) ఒకచోట అల్లాహ్ ప్రసాదించిన నాలుగు నిదర్శనాలను గూర్చి ప్రస్తావిస్తూ ఇలా తెల్పినారు.

1. నాకు ఖుర్‌ఆన్ షరీఫ్ చమత్కార చాయ రూపంలో అరబి అద్భుత నైపుణ్యపు చిహ్నము లభించినది. దీనికి పోటి ఎవరు లేరు.

2. ఖుర్‌ఆన్ కరీం యొక్క సత్యకాంతులను వివరించే చిహ్నము నాకు ఇవ్వబడింది. ఇందులో నాకు పోటిగా ఎవరు నిల్వలేరు. (జరూరతుల్ ఇమాం, రూహానీ ఖజాయిన్ సంపుటి13, పుట 496)

(11వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో హజ్రత్ అబూఉబైదహ్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచుండెను. మిగిలిని భాగమును ఈ రోజు ప్రస్తావించెదను. యర్మూక్ ప్రాంతంలో యుద్ధం జరుగడం వలన దానికి యర్మూక్ యుద్ధం అని పేరు వచ్చింది. ఈ యర్మూక్ సిరియా దేశం ప్రక్కన ఉన్నటు వంటి ఒక లోతట్టు ప్రాంతం. హిజ్రి 15వ సంవత్సరములో సిరియా దేశంలో ఒక పెద్ద యుద్ధం జరిగింది. ఆ యుద్ధం యర్మూక్ నదీ పరివాహక లోతట్టు ప్రాంతమైన యార్మూక్‌లో జరిగింది.

ఓ వీరనారిమణులారా! గుడారాల మేకులను మీ చెతులలో పట్టుకోండి, మీ ఒడులను రాళ్ళతో నింపుకోండి, ముసల్మానులలో యుద్ధ ప్రేరణ కల్పించండి. మీరు విరోచితముగా పోరాడు దినము ఈ రోజే. వెనుకడుగు వేయకండి అని ముస్లిం సైనికులను ప్రోత్సహించండి. ఒకవేళ ముసల్మానులకు విజయం లభించినచో మీరు ఉన్న చోటనే ఉండండి. పొరపాటున ముస్లిం సైనికులు వెనుకడుగు వేసినచో మీరు మేకులను, రాళ్ళను వారి ముఖాలపై విసిరి వేయండి. అలా వారిని తిరిగి యుద్ధ మైదానంలోకి పంపండి. మీ పిల్లలను పైకి ఎత్తుకొని పట్టుకోండి. మీ భార్య పిల్లల కోసం, ఇస్లాం ధర్మము కోసం మీరు ప్రాణ త్యాగాలు చేయండి అని వారిని రెచ్చగొట్టండి.

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ వారందరిలో సమానత్వంను, న్యాయబద్ధతను నింపారు. శాంతి, సామరస్యతలను పెంపొందించారు. ప్రతి ఒక్కరికి మత స్వాతంత్రమును కల్పించారు. మీరందరు ఆదమ్ కుమారులైనందున పరస్పరం మీరందరు సోదరులు, మానవతా దృష్ట్యా మీలో ఎలాంటి తారతమ్యాలు లేవు అనే ఇస్లామీయ స్ఫూర్తిని వారిలో పుట్టించారు.

హజ్రత్ ఉమర్ రజికు తావూన్ గూర్చి తెలియగానే అక్కడి ప్రజలను ఏకం చేసి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. అనగా గతంలో కూడ సిరియాలో ఇలాంటి అంటువ్యాధులు ప్రభలినాయి, కావున ఆ సమయంలో అక్కడి ప్రజలు ఎలాంటి జాగ్రతలు తీసుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అందుకు అక్కడి ప్రజలు ఇలాంటి వ్యాధులు వ్యాపిస్తున్నప్పుడు ఆ ప్రాంత ప్రజలు నగరాలలో కాకుండా జనాభా రహిత ప్రాంతాలకు వలస వెళ్ళిపోయేవారు. వ్యాధి ప్రభావం పూర్తి స్థాయిలో తగ్గిపోయాక తిరిగి వారి వారి గృహాలకు వచ్చేవారు అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి హిజ్రి 18వ సంవత్సరములో మృతి చెందారు. మృతి చెందునాటికి వారి వయస్సు 58 సంవత్సరాలు.

ఇప్పుడు నేను కొన్ని జనాజ నమాజ్‌లను చదువించెదను. వారి వివరణలు ఇలా గలవు: మొదటి జనాజ అమరులైన మన ప్రియమైన ప్రొఫేసర్ డాక్టర్ నయీమొద్దీన్ ఖటక్ గారు తండ్రి ఫజల్ దీన్ ఖటక్ గారు, పేషావర్ జిల్లాకు చెందినవారు, కొన్ని రోజుల క్రితం అమరులైనారు. అక్టోబర్ 5వ తేదిన, మధ్యాహ్నం ఒకటిన్నరకు వ్యతిరేకులు తుపాకితో కాల్చి అమరుడిని చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవ జనాజ ఉసామా సాదిఖ్ తండ్రి ముహమ్మద్ సాధిఖ్ గారిది. వీరు జామిఅ అహ్మదియ్య జర్మని విద్యార్థులు. కొన్ని రోజుల క్రితం రాయిన్ నదీలో మునిగి చనిపోయారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అమరుని వయస్సు మృతి చెందునాటికి 20 సంవత్సరాలు.

మరొక జనాజ నమాజ్ గౌ॥ సలీం అహ్మద్ మలిక్ గారిది. వీరు గతంలో ప్రభుత్వ విద్యాశాఖలో సేవలందిస్తూ వచ్చారు. ఆ తరువాత వారు పదవి విరమణ చేశారు. జామిఅ ప్రారంభించిన తరువాత వారు జామిఅలో ఉపాధ్యాయులుగా కూడ కొనసాగారు. సెప్టెంబర్ 24వ తేదినా 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

అల్లాహ్ తాలా వారిపై దయా, కరుణాను కురిపించుగాకా, కుటుంబ సభ్యులకు, పిల్లలకు, వారి వంశస్తులకు సహనం ఓర్పును అనుగ్రహించుగాకా!, వారి వలే ఖిలాఫత్ పట్ల విధేయత ప్రదర్శిస్తూ, జమాఅత్‌లో ముడిబడి ఉండును గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 అక్టోబర్ 2020, (09 ఇఖా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

గత జుమా ప్రసంగంలో హజ్రత్ అబూఉబైదహ్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచుండెను. మిగిలిని భాగమును ఈ రోజు ప్రస్తావించెదను. యర్మూక్ ప్రాంతంలో యుద్ధం జరుగడం వలన దానికి యర్మూక్ యుద్ధం అని పేరు వచ్చింది. ఈ యర్మూక్ సిరియా దేశం ప్రక్కన ఉన్నటు వంటి ఒక లోతట్టు ప్రాంతం. హిజ్రి 15వ సంవత్సరములో సిరియా దేశంలో ఒక పెద్ద యుద్ధం జరిగింది. ఆ యుద్ధం యర్మూక్ నదీ పరివాహక లోతట్టు ప్రాంతమైన యార్మూక్‌లో జరిగింది. ఈ యర్మూక్ యుద్ధంలో రోమన్ ప్రజలు బహాన్ ఆధ్వర్యంలో 2లక్షల 50వేల మంది సైనికులుగా పాల్గొన్నారు. అందుకు భిన్నముగా చూసినచో ముసల్మానుల సైన్యం కేవలం ముప్పైవేలు మాత్రమే. వారిలో ఒకవేయ్యి మంది అనుచరులు పాల్గొనగా, సుమారు 100 మంది బద్రీ అనుచరులు కూడ పాల్గొన్నారు.

సలహాలు, సంప్రదింపుల తరువాత ముసల్మానులు హమస్‌లో ఉన్న మరో ముస్లిం సైన్యాన్ని తాత్కాలికముగా తమ వద్దకు పిలిపించుకున్నారు. అప్పుడు ముసల్మానులు హమస్ దేశ క్రైస్తవులతో మేము తాత్కాలికముగా మీ దేశాన్ని వదిలి వెళ్ళు చున్నాము. కావున మేము మీకు రక్షణ కల్పిస్తాము అని చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాము అని తెల్పుచూ వారి వద్ద వసూలు చేసిన జిజియా పన్నులను తిరిగి వారికి ఇచ్చివేశారు. ప్రజలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో ఆ కాలంలో ప్రజల నుండి పన్నులు వసూలు చేసేవారు. కాని ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల కారణంగా వారికి అనగా హమస్ ప్రజలకు రక్షణ కల్పించలేక పోవుచున్నామని వారి పన్నులను వారికి తిరిగి ఇచ్చివేశారు. ఆ మొత్తం పన్నులన్ని కొన్ని లక్షల రూపాయలలో ఉన్నాయి. ఇంత పెద్ద మొత్తాన్ని వారికి తిరిగి ఇస్తున్నప్పుడు ముసల్మానుల సదుద్దేశం, న్యాయబద్ధతను చూసి హమస్ ప్రజలైన క్రైస్తవులు ఏడ్చారు. అంతేగాకా ముసల్మానులు అక్కడి నుండి బయలుదేరుచున్నప్పుడు, వారు ఇళ్ళపైకి ఎక్కి వారికి వీడుక్కోలు పలుకుచూ, ఓ కరుణా హృదయం గల ముసల్మాను నాయకులారా! దేవుడు మరల మిమ్ము మా దేశానికి తిరిగి తీసుకవచ్చును గాకా! అని దీవించారు. ముసల్మానులు హమస్ ప్రాంతాన్ని వదిలి వేయడం వలన రోమన్‌లకు ఇంకా ధైర్యం పెరిగింది. కావున వారు ముసల్మానులతో యుద్ధం చేయుటకు చాలా పెద్ద సైన్యంతో యర్మూక్ ప్రాంతంలో సన్నహాలు చేసుకున్నారు. కాని ముసల్మానుల ధైర్యం, త్యాగస్ఫూర్తిని చూసి వారి మనస్సులో లోలోన అందోళనకు గురికాసాగాయి. అందుకే ఏదో ఒక విధముగా ముసల్మానులతో సంధి కుదుర్చుకోవాలనే ఆలోచనలో

పడ్డారు. సంధి కోసం ప్రయత్నాలు కూడ చేశారు. ఈ క్రమంలోనే రోమన్ సైన్యాధ్యక్షుడైన బహాన్, జార్జ్ అనబడే ఒక రోమర్ రాయబారిని ముసల్మానుల వద్దకు పంపాడు. అతడు ఇస్లాం సైన్యం వద్దకు చేరుకున్న సమయంలో ముసల్మానులు మఘ్‌రిబ్ నమాజ్ సల్పుచున్నారు. ముసల్మానులు భక్తి శ్రద్ధలతో అల్లాహ్ ముందు సాష్టాంగం చేయు దృశ్యంను చూసిఅతడు చాలా ప్రభావితుడై నాడు. ఫలితముగా అతడు హజ్రత్ అబూఉబైదహ్ రజిను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నాడు. వాటిలో ఒకటిగా హజ్రత్ ఈసా (అ)ను గూర్చి మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రశ్నించాడు. అందుకు సమాధానముగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజియల్లాహు తాలా అన్‌హు పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ క్రింది సూక్తిని చదివి వినిపించారు:

" యా అహ్‌లల్ కితాబి లా తఘ్‌లూ ఫి దీనికుం వలా తఖూలూ అలల్లాహి ఇల్లల్ హఖ్ఖ ఇన్నమల్ మసీహు ఇసబ్ను మర్‌యమ రసూలుల్లాహి వ కలిమతుహు అల్‌ఖా హా ఇలా మర్‌యమ వ రూహున్ మిన్‌హు ఫ ఆమినూ బిల్లాహి వ రుసులిహీ వలా తఖూలూ సలాసతున్ ఇన్‌తహూ ఖైరన్‌లకుం ఇన్నమల్లాహు ఇలాహున్ వాహిదున్ సుబ్‌హానహూ అన్‌యకూన లహు వలదున్ లహు మాఫిస్సమావాతి వమాఫిల్ అర్‌జి వకఫా బిల్లాహి వకీలా"

(నిసా: 172).

అనగా ఓ గ్రంథము పొందిన వారలారా! మీరు మీ ధర్మము విషయంలలో హద్దులు మీరకుము. అల్లాహ్ విషయంలో మీరు సత్యం కాకుండా మరేమియును మాట్లాడకూడదు. మరియమ్మ కుమారుడైన ఏసు నిశ్చయముగా ఒక దైవ ప్రవక్త మరియు అతని నిదర్శనం. అతడు ఏసును మరియంను ఆధారము చేసుకొని అవతరింపజేసెను. అల్లాహ్ వైపు నుండి వారొక ఆత్మ. కావున మీరు అల్లాహ్‌ను అతని ప్రవక్తను విశ్వసించండి. త్రిమూర్తులు అని పలుకకుము, వదిలివేయుము. అలా చేయడంలోనే మీకు మంచి జరుగును. నిశ్చయముగా అల్లాహ్ ఒక్కడే ఆరాధ్యదైవము. అతడు పవిత్రుడు, అతనికి కుమారుడే లేడు. భూమ్యాకాశములలో ఉన్నదంతయు అతనికే చెందును. క్రియాశీలుడైన అల్లాహ్ ఒక్కడే చాలును.

ఆ తరువాత మరొక సూక్తిని చదువి వినిపించారు:

లన్ యస్తన్‌కిఫల్ మసీహు అన్‌యకూన అబ్దన్ లిల్లాహి వలల్ మాలాఇకతు ముకర్రబీన్. (నిసా:173)

తనను తాను దేవుని దాసుడనని పిలిపించుకోవడంలో మసీహ్ ఏ మాత్రం మొహమాట పడదు. నిర్ధేశిత దేవదూతలు కూడ ఈ విషయాన్ని తప్పుగా భావించరు.

పవిత్ర ఖుర్ఆన్ బోధనలు విన్న తరువాత మసీహ్‌కి ఉండవలసిన స్థానం ఇదేనని, మీ ప్రవక్త సత్యవంతులని ముసల్మానులను కొనియాడుతూ రాయబారిగా వచ్చినవంటి జార్జ్ ఇస్లాంను స్వీకరించాడు. పైగా అతడు తిరిగి తన సైన్యం వద్దకు కూడ వెళ్ళుటకు సిద్ధముగా లేకుండెను. కాని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మాత్రం ఈ చర్య వాగ్దాన భంగం అవుతుందని జార్జ్‌కు నచ్చజెప్పి, ఒకవేళ నీవు మాతో ఉండాలని ఆశించినచో రేపు మా రాయబారి మీ వద్దకు వచ్చినప్పుడు వారితో కలిసి తిరిగి రమ్మని చెప్పి జార్జ్‌ను పంపించారు. ఆపై హజ్రత్ అబూ ఉబైదహ్ క్రైస్తవ సైన్యానికి ఇస్లాం సందేశాన్ని అందిస్తూ, ఇస్లామీయ సోదర భావం, సమానత్వంలను తెలియజేస్తూ ఇస్లామీయ సిద్ధాంతాలను గూర్చి వారికి తెలియజేయడం జరిగింది. ఇందుకోసం మరుసటి రోజు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను రాయబారిగా పంపడం జరిగింది. కాని ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అలా యుద్ధానికి శంఖంను పూరించారు. సైన్యంతో పాటు ముస్లిం మహిళలు కూడ ఉన్నారు. వారు ముస్లిం సైనికులకు మంచినీటిని అందించడం, గాయపడిన వారికి చికిత్స చేయడం, సైనికులలో ఉత్సాహాన్ని నింపడం వంటి కార్యక్రమాలు చేపట్టేవారు. ఆ మహిళలో హజ్రత్ అబూ బకర్ రజి కుమార్తే హజ్రత్ అస్మా మరియు మక్కా విజయం రోజున ఇస్లాంను స్వీకరించినటువంటి హజ్రత్ అబూసుఫ్యాన్ భార్య హజ్రత్ హిందా బిన్ ఉత్బా మరియు హజ్రత్ ఉమ్మే అబాన్ వంటి గొప్ప గొప్ప నారిమణులు ఉన్నారు. యుద్ధం ప్రారంభించుటకు ముందు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ముస్లిం మహిళలను ఉద్దేశిస్తూ ఈ విధముగా ప్రసంగించారు. ఓ వీరనారిమణులారా! గుడారాల మేకులను మీ చేతులలో పట్టుకోండి, మీ ఒడులను రాళ్ళతో నింపుకోండి, ముసల్మానులలో యుద్ధ ప్రేరణ కల్పించండి. మీరు విరోచితముగా పోరాడు దినము ఈ రోజే. వెనుకడుగు వేయకండి అని ముస్లిం సైనికులను ప్రోత్సహించండి. ఒకవేళ ముసల్మానులకు విజయం లభించినచో మీరు ఉన్న చోటనే ఉండండి. పొరపాటున ముస్లిం సైనికులు వెనుకడుగు వేసినచో మీరు మేకులను, రాళ్ళను వారి ముఖాలపై విసిరి వేయండి. అలా వారిని తిరిగి యుద్ధ మైదానంలోకి పంపండి. మీ పిల్లలను పైకి ఎత్తుకొని పట్టుకోండి. మీ భార్య పిల్లల కోసం, ఇస్లాం ధర్మము కోసం మీరు ప్రాణ త్యాగాలు చేయండి అని వారిని రెచ్చగొట్టండి. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ముస్లిం సైనికులను ఉద్దేశిస్తూ ఇలా ప్రసంగించారు: ఓ దేవుని దాసులారా! దేవుని సహాయం చేయుటకై ముందుకు రండి. ఫలితముగా అతడు మీకు కూడ సహాయాన్ని అందించును. మీ అడుగులకు కూడ స్థిరత్వమును అందించును. ఓ అల్లాహ్ దాసులారా! సహనంను వహించుము. నిశ్చయముగా సహనమే అవిశ్వాసమును అంతమొందించు ఆయుధం మరియు దేవుని మెప్పు పొందుటకు మార్గం. తప్పిదాలను చెరిపివేసుకొనుటకు అవకాశం. మీ వరుస క్రమాలను చెరిగి పోనివ్వకండి. మీరే మొదట యుద్ధాన్ని ప్రారంభించకండి. మీ భర్చీలను సిద్ధం చేసుకోండి, మీ బల్లెములను అడ్డుగా పెట్టుకోండి. మీ నోటితో దైవ స్మరణ చేయండి. దేవుని ఆకాంక్షను నెరవేర్చుటకు ప్రయత్నించుము. యుద్ధాన్ని మీరు ప్రారంభించకూడదు, శత్రుసైన్యాన్ని చూసి వెన్ను చూపి పారిపోకూడదు అని సూచించెను.

యుద్ధ మైదానంలో శత్రువులు తమ ఎదుట బంగారపు సిలువను నాటుకున్నారు. శత్రువుల ఆయుధాల మెరుపు కన్నులను మిరిమిట్లు గొలుపసాగెను. పైగా వారు తన నుండి పాదాల వరకు లోహపుతో నిండి యున్నారు. అనగా లోహపు కవచమును ధరించారు. యుద్ధ మైదానం నుండి పారిపోమని, పోరాడెదమని లేదా ప్రాణాలు అర్పించెదము అని శత్రుసైనికులు ప్రతిజ్ఞలు చేసుకొని తమ కాళ్ళను గొలుసులతో బంధించుకున్నారు. ఫాద్రీలు ఇంజీల్ ఉపదేశాలను చదివి వినిపిస్తూ సైన్యాన్ని రెచ్చగొట్టుచున్నారు. సముద్రపు అలల వలే శత్రుసైన్యం ఒక్కసారిగా ముందుకు దూకింది. ఒకవైపు రెండు లక్షల యాబై వేల శత్రు సైన్యం. మరోవైపు 30వేల ముస్లిం సైన్యం. యుద్ధం ప్రారంభమైనది. ప్రారంభములో రోమన్ సైనికులు అధిక్యతను ప్రదర్శించ సాగారు. ఫలితముగా ముసల్మానులు వెనకకు త్రోసివేయబడ్డారు.

ముసల్మాను సైన్యంలో అనుచరులు ఎవరు ఎవరు అనే విషయాన్ని క్రైస్తవులు రహస్యముగా తెలుసుకున్నారు. ఆపై ఒక ప్రత్యేక విల్లుకారుల బృందాన్ని సిద్ధం చేసి ఒక గట్టుపై కూర్చోబెట్టి కేవలం అనుచరులపైనే బాణాలు సంధించాలని వారికి సూచనలు ఇచ్చారు. ప్రముఖులు మృతి చెందినచో మిగిలిన సైన్యం మనస్థాపానికి గురై యుద్ధ మైదానం నుండి పారిపోతుందని వారు అంచనా వేశారు. అలా వారి ఎత్తుగడలకు అనేక మంది అనుచరులు వీరమరణం పొందారు. మరి కొంతమంది అనుచరులు తమ చూపును కోల్పోయారు. శత్రువుల ఎత్తుగడలను అంచనా వేసిన అబూజహల్ కుమారుడు అక్రమా తన సన్నిహితులను తీసుకొని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వద్దకు చేరుకున్నారు. అక్రమా మక్కా విజయం రోజున ఇస్లాంను స్వీకరించారు. పైగా మక్కా విజయోత్సవ దినమున ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా గత పాపములను మన్నింపజేసుకొను అవకాశము నాకు కల్గుటకు అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరని రసూలుల్లాహ్ (స)ను అభ్యర్థించుకున్నారు. కావున ఆ వీరుడు తన మిత్రులతో కలసి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వద్దకు చేరుకొని " అనుచరులు ఇస్లాం కొరకు చాలా గొప్ప గొప్ప సేవలు అందించారు. కావున ఇకనైన మాకు వారి తరువాత గొప్పగొప్ప సేవలు అందించు అవకాశమును కల్పించండి, మేము శత్రు సైన్యపు గుండెలపై దాడి చేయుదుము అనగా శత్రుసైన్యపు మధ్యలో దాడి చేస్తాము. శత్రు సైన్యాధికారులను హతమార్చుతాము" అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ అబూ ఉ బైదహ్ " ఇది చాలా ప్రమాదకరమైన అంశం. అలా దాడి చేసినచో దాడి చేసిన యువకులందరు ప్రాణాలు కోల్పోతారు " అని వారికి నచ్చజెప్పారు.

అందుకు అక్రమా " మీరు చెప్పినది నిజమే, కాని మనకు ఇంతకు మించిన మరో మార్గం లేదు, ఒకవైపు అనుచరులు వీరమరణం పొందుతున్నారు. అలాంటి పరిస్థితులలో నవయువకులు ప్రాణాలతో ఉండాలని మీరు భావిస్తున్నారా?" అని ఆవేదన వ్యక్త పరిచెను. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారిలో అచంచల విశ్వాసం ఏర్పడింది. దైవ మార్గంలో ప్రాణాలు అర్పించాలనే ఆకాంక్ష కూడ అమితముగా ఉండెను. కావున వారు పదే పదే నాలుగు వందల మంది సైనికులతో శత్రుసైన్యంపై దాడి చేయుటకు అనుమతి ఇవ్వమని అక్రమా అభ్యర్థించగా, చివరికి వారి అభ్యర్థనను స్వీకరిస్తూ హజ్రత్ అబూ ఉబైదహ్ వారికి అనుమతినిచ్చారు. అలా వారు శత్రుసైన్యం మధ్యలో దాడి చేసి శత్రువులను ఓడించారు. కాని ఆ పోరాటంలో అనేక మంది నవ యువకులు ప్రాణాలు కోల్పోయి అమరులైనారు. రోమన్ సైనికులు తమ వెనుకాల త్రొవ్వుకున్న గోతుల వైపే రోమన్ సైన్యాన్ని ముసల్మానులు నెట్టుకుంటూ వచ్చారు. మరోవైపు రోమన్‌లు గొలుసులతో తమ కాళ్ళను తామే బంధించుకున్నారు. కావున వారికి పారిపోవుటకు అవకాశం లేనందున ఒకరిపై మరొకరు ఆ గోతులలోనే పడ్డారు. ఒక్కడు పడిపోవడమే గాకుండా తనతో పాటు మరో పది మందిని ఆ గోతులలో పడేశాడు. మరో 80వేల సైన్యం వెనుకకు జరుగుతూ జరుగుతూ యర్మూక్ నదిలో మునిగిపోయా ప్రాణాలు విడిచారు. యుద్ధ మైదానంలో ఒక లక్ష రోమన్ సైన్యాన్ని ముసల్మానులు హతమార్చారు. మూడు వేల మంది ముసల్మాను సైనికులు వీరమరణం పొందారు. ఇది యర్మూక్ యుద్ధ ఘట్టం.

(రోషన్ సితారే రచయిత గులాం బారి సాహెబ్, సంపుటి 2, పుట 21-25) (తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 181) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 497, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్)

ఈ యుద్ధ చివరి ఘట్టాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఒక చోట ఇలా తెలిపారు: యుద్ధం ముగిసిన వెంటనే ముసల్మానులు అక్రమా మరియు వారి సన్నిహితుల కోసం ప్రత్యేకంగా అన్వేషించసాగారు. వారి సన్నిహితులలో 12 మంది తీవ్ర గాయాలపాలైనారు. వారిలో అక్రమా కూడ ఉన్నారు. ఒక ముస్లిం సైనికుడు అక్రమా వద్దకు వెళ్ళి చూడగా, వారి పరిస్థితి చాలా దారుణంగా కన్పించింది. అందుకు ఆ సైనికుడు ఓ అక్రమా! నా వద్ద నీళ్ళ సంచి ఉన్నది. నీవు కొన్ని మంచినీళ్ళు త్రాగుము అని సలహా ఇచ్చెను. అప్పుడు అక్రమా తన ముఖమును ప్రక్కకు చూడగా, వారి ప్రక్కన హజ్రత్ అబ్బాస్ కుమారుడైన హజ్రత్ ఫజల్ తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. వారి స్థితిని చూసి అక్రమా ఆ సైనికుడితో "నేను తీవ్రముగా వ్యతిరేకిస్తున్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయ సహకారములు అందించిన వారి కుమారులు తీవ్రమైన దాహంతో తల్లడిల్లిపోతూ ప్రాణాలు విడుచుటకు సిద్ధముగా ఉన్నారు. కావున ఆ మంచినీళ్ళు త్రాగి నా ప్రాణాలు దక్కించుకొనుటకు నా పౌరుషం ఒప్పుకోవడం లేదు, కావున ముందుగా వారికి అనగా హజ్రత్ అబ్బాస్ కుమారుడైన హజ్రత్ ఫజల్‌కు మంచి నీళ్ళు త్రాగించుము, వారు త్రాగిన తరువాత మిగిలినచో నా వద్దకు రమ్ము" అని తెలిపి పంపెను. ఒకరి పట్ల మరొకరికి ఒక నూతన త్యాగ స్ఫూర్తి కల్గింది. అలా ఆ సైనికుడు హజ్రత్ ఫజల్ వద్దకు వెళ్ళగా, వారు మరొకరిని చూపిస్తూ నా కంటే ఎక్కువ నీటి అవసరం వారికి ఉన్నది అని ప్రక్కన ఉన్న మరోకరిని చూపిస్తూ వారికే ముందుగా త్రాపించుము అని పంపించారు. అలా ఆ సైనికుడు ఎవరి వద్దకు వెళ్ళిన కూడ వారు ఆ సైనికుడిని మరొకరి వద్దకు పంపేవారు. అంతేగాని ఎవ్వరు కూడ ముందుగా మంచినీళ్లు త్రాగలేదు. అలా ఆ సైనికుడు గాయపడిన చివరి సైనికుడి వద్దకు చేరుకునేలోగా, అప్పటికే ఆ వ్యక్తి వీరమరణం పొందాడు. అప్పుడు ఆ సైనికుడు వెనుకకు తిరిగి చూడగా వెనుక ఉన్నటు వంటి వ్యక్తి కూడ అమరుడైనారు. అలా తిరిగి అక్రమా వద్దకు చేరుకునేలోగా, అక్రమా కూడ స్వర్గస్తుడైనారు. (హర్ అహ్మది ఔరత్ అహ్మదియ్యత్ కి సదాకత్ క ఏక్ జిందా నిషాన్ హై, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 26, పుట 203-231)

సిరియా ప్రజలు వివిధ మత సాంప్రదాయాలను అనుసరించేవారు. వారిలో భాషా బేదాలు కూడ ఉన్నాయి. ఆ దేశస్తులు కూడ వివిధ జాతులలో విడిపోయి ఉన్నారు. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ వారందరిలో సమానత్వంను, న్యాయబద్ధతను నింపారు. శాంతి, సామరస్యతలను పెంపొందించారు. ప్రతి ఒక్కరికి మత స్వాతంత్రమును కల్పించారు. మీరందరు ఆదమ్ కుమారులైనందున పరస్పరం మీరందరు సోదరులు, మానవతా దృష్ట్యా మీలో ఎలాంటి తారతమ్యాలు లేవు అనే ఇస్లామీయ స్ఫూర్తిని వారిలో పుట్టించారు. కొందరు కొన్ని సందర్భాలలో ప్రజలను బలవంతముగా ముసల్మానులను చేశారనే ఆరోపణలు చేస్తుంటారు. అలాంటి వారి ఆరోపణలు వీరు తమ ఆచరణల ద్వారా ఖండించారు. రోమన్ ప్రజలకు పూర్తి మత స్వాతంత్రతను కల్పించారు. వివిధ తెగల వారికి ఒక గుర్తింపును కల్పించారు. శాంతియుత వాతవరణంను నెలకొల్పినారు. పూర్తి స్థాయిలో ధార్మిక స్వాతంత్ర్యమును కల్పించారు. అరబ్‌కు చెందిన కొన్ని తెగలు సిరియాలో జనజీవనాన్ని కొనసాగిస్తూ, క్రైస్తవ ధర్మాన్ని అనుసరించేవి. హజ్రత్ అబూ ఉబైదహ్ రజియల్లాహు అన్హు ప్రయత్నం మరియు పాలన దక్షతల వలన ఆయా తెగల వారు కూడ ఇస్లాంను స్వీకరించారు. కేవలం ప్రచారం వలన కాదు, ఆదర్శవంతమైన వారి నడవడికకు ముగ్ధులై ఇస్లాంను స్వీకరించారు. యర్మూక్ విజయానికి కొన్ని రోజుల ముందు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్హు మృతి చెందారు. హజ్రత్ ఉమర్ రజి తదుపరి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. హజ్రత్ ఉమర్ రజి సిరియా దేశపు పర్యవేక్షణ, సైన్యాధ్యక్షత వంటి బాధ్యతలను హజ్రత్ అబూ ఉబైదహ్‌కు రజి అప్పగించారు. హజ్రత్ ఉమర్ రజి నియమించిన ఈ నియామక ఉత్తర్వులు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజికు వద్దకు చేరు సమయానికి యుద్ధం చాలా తీవ్ర రూపంలో కొనసాగుతుంది. అందుకే హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఈ విషయాన్ని గూర్చి ఎవరికి తెలియకుండా జాగ్రత్త వహిస్తూ, ఇతరుల ఆధ్వర్యంలో యుద్ధం కొనసాగిస్తున్నారు. కాని ఈ నియామక ఉత్తర్వును గూర్చి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికుతెలియగా, వారు హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో మీరు ఈ విషయాన్ని ఎందుకు దాచిపెట్టారు అని ప్రశ్నించారు. అనగా ఆ సమయంలో ఖాలిద్ బిన్ వలీద్ రజి సైన్యాధ్యక్షుడిగా కొనసాగుచున్నారు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మనం శత్రువులతో పోరాడుచున్నాము, కావున ఇలాంటి సమయంలో ఈ ఉత్తర్వు వలన మీకు బాధ కల్గుతుందని నేను భావించాను అని సమాధానం ఇచ్చారు. అలా ముసల్మానులకు విజయం చేకూరిన తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తన సైన్యాన్ని తీసుకొని ఇరాక్ తిరిగి వెళ్ళుటకు సిద్ధముకాగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వారిని తమ వద్ద కూర్చోబెట్టుకున్నారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తన ప్రయాణాన్ని ప్రారంభిస్తూ అక్కడి ప్రజలను ఉద్దేశిస్తూ ఇలా ప్రసంగించారు: ఈ సమాజానికి న్యాసవంతులైన వారిని అనగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను మీ పర్యవేక్షకులుగా నియమించడం జరిగింది. కావున మీరు చాలా అదృష్టవంతులు. అందుకు అబూ ఉబైదహ్ రజి ఇలా అన్నారు: దేవుని ఖడ్గాలలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ కూడ ఒక ఖడ్గమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని తెలిపారు. మొత్తానికి వారు ఇరువురు ప్రేమానురాగాలు కల్గినటు వంటి వాతవరణంలో ఒకరు మరొకరి నుండి విడిపోయారు. (రోషన్ సితారే, గులాం బారి సాహెబ్, సంపుటి 2, పుట 26-27).

ఇది ఒక విశ్వాసుడి ధార్మికత. పేరు ప్రఖ్యాతల అకాంక్ష లేదు. అధికారం, న్యాయకత్వపు కోరికలు అంతకన్న లేవు. కేవలం దేవుని ప్రీతిని పొందాలని, దేవుని చక్రవర్తిత్వం ప్రపంచంలో కొనసాగాలనే ఒకే ఒక్క ఆకాంక్ష వారికి గలదు. ఇదే మనం లక్ష్యం, వీరే మనకు ఆదర్శం. ప్రతి పదవి దారుడు, ప్రతి అహ్మదీ ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

బైతుల్ ముఖద్దస్ విజయంలోకూడ హజ్రత్ అబూ ఉబైదహ్ రజి చాలా కీలకమైన పాత్రను పోషించారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి తన సైన్యంతో ఫలస్తీన్ నగరాలపై దాడి చేసి ఆయా నగరాలను జయించిన తరువాత బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడించారు. అప్పటికి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తన సైన్యంతో బైతుల్ ముఖద్దస్‌కు చేరుకున్నారు. కోటల ముట్టడితో క్రైస్తవులు ఆవేదన చెందుతూ ముసల్మానులతో సంధి కుదుర్చుకొనుటకు సుముఖతను

చూపసాగారు. కాని హజ్రత్ ఉమర్ రజి స్వయముగా ఆ సంధిలో పాల్గొనాలని వారు ఒక నిబంధనను విధించారు. క్రైస్తవుల ఆకాంక్షను గూర్చి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అలీ రజిను తాత్కాలిక అమీర్‌గా నియమించి, హిజ్రి 16వ సంవత్సరము రబీవుల్ అవ్వల్ మాసంలో మదీనా నుండి ప్రయాణం చేసి దమిష్కస్ నగరానికి ప్రక్కన ఉన్నటువంటి జాబియా నగరంలో బస చేశారు. వారిని స్వాగతించుటకు సైన్యాధికారులందరు ముందుగానే ఆ నగరానికి చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న హజ్రత్ ఉమర్ రజి నా సోదరుడు ఎక్కడ ఉన్నాడు. అని ప్రశ్నించారు. అందుకు సైన్యాధికారులు ఓ అమీరుల్ మోమినీన్! మీ సోదరుడు అనగా ఎవరు? అని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అబూ ఉబైదహ్ రజి అని సమాధానం ఇచ్చారు. అప్పుడు సైన్యాధికారులు వారు త్వరలోనే చేరుకుంటారు అని సమాధానం ఇస్తుండగానే హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తమ ఒంటెపై సవారి చేస్తూ అక్కడికి చేరుకున్నారు. ఆపై సలాంలు తెల్పుచూ వారి ప్రయాణ మంచి చెడులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఇతరులందరిని వెళ్ళి పొమ్మని అనుమతి నిచ్చి స్వయముగా వారు మాత్రం హజ్రత్ అబూ ఉబైదహ్ రజి గారి గుడారంలోకి వెళ్ళిపోయారు. ఆ గుడారంలోకి వెళ్ళిచూడగ అక్కడ కేవలం ఒక ఖడ్గం, ఒక ఢాలు, ఒక చాప, ఒక పల్లెము తప్ప మరేమీ లేకుండెను. ఈ దృశ్యాన్ని చూసి హజ్రత్ ఉమర్ రజి ఓ అబూ ఉబైదహ్! రజి కొంత సామాగ్రిని సమకూర్చుకున్నచో బాగుండేది కదా! గుడారంలో కనీసం నిత్యవసర వస్తువులైన ఉండాలి కదా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబూ ఉ బైదహ్ రజి ఓ అమీరుల్ మోమినీన్! అలాంటి వస్తువులు విలాసాల వైపు ఆసక్తిని పెంచుతాయి, వస్తువులను సమకూర్చు కోగలను, కాని ఆ వస్తువులను చూస్తూ కూర్చున్నచో ఇక జీవితం విలాసాల కు అలవాటు పడిపోతుంది. అందుకే నేను అలాంటి వస్తువులను సమకూర్చుకోలేదు అని సమాధానం ఇచ్చారు. ఆ పర్యటనలోనే మనస్సును కదిలించివేయు సంఘటన ఒకటి చోటు చేసుకుంది. ఆ ఘటనను గూర్చి గతంలో కూడ తెలియజేయడం జరిగింది. అది హజ్రత్ బిలాల్ రజి అజాన్ ఇచ్చునట్టి ఘటన. హజ్రత్ బిలాల్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అజాన్ ఇవ్వడం వదిలి వేశారు. కాని అది నమాజ్ సమయం కావున అక్కడి ప్రజలు హజ్రత్ బిలాల్ రజితో అజాన్ ఇప్పించండి అని పదే పదే హజ్రత్ ఉమర్ రజిను వేడుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఆదేశానుసారం హజ్రత్ బిలాల్ రజి అజాన్ ప్రారంభించెను. అందరి కన్నులలో కన్నీరు కారాయి. ప్రజల కన్నులు కన్నీటితో నిండిపోయాయి. అందరి కంటే ఎక్కువ హజ్రత్ ఉమర్ రజి ఏడ్చారు. ఎందుకనగా ఆ అజాన్ వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంను గుర్తు చేసింది. (రోషన్ సితారే, గులాం బారి సాహెబ్, సంపుటి 2, పుట 28-30) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 106, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

రోమన్ సైనికుల చివరి ప్రయత్నంనుగూర్చి ఈవిధముగా వ్రాసారు: ముసల్మానుల ఆధీనంలో నుండి సిరియా దేశంను స్వాధీనం చేసుకోవడం కోసం రోమన్ సైనికులు హిజ్రి 17వ సంవత్సరములో చివరి ప్రయత్నం చేశారు. ఆ క్రమంలోనే వారు ఉత్తర సిరియా, ఉత్తర ఇరాక్ వైపు ఉన్నటు వంటి చిన్న చిన్న ద్వీపాలలో ఉన్న ప్రజలను అదే విధముగా అర్మానియా ప్రాంతానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజలు, క్రైస్తవులు, ఈరానీయులు హర్ఖిల్ వద్దకు చేరుకొని ముసల్మానులకు వ్యతిరేకముగా తమకు సహాయంను అందించమని విన్నవించుకున్నారు. ఆపై తమకు 30వేల మంది సైనికులను సహాయంగా అందించమని వేడుకున్నారు. వాస్తవానికి అప్పటివరకు చిన్న చిన్న ద్వీపాలన్నింటిని హజ్రత్ సయాద్ బిన్ అబీ వఖాస్ రజి జయించారు. కాని ఆదివాసులు ఉన్నటు వంటి కొన్ని ద్వీపాలను మాత్రం వదిలివేసారు. మరోవైపు రోమన్ సామ్రాజ్యాధిపతి అయినా ఖైసర్ సముద్ర సైనిక బలగాల శక్తి ఇంకా బలంగానే ఉన్నది. కావున ఈ అవకాశమును ఖైసర్ అదృష్టముగా భావించి తన బలమైన సముద్ర బలగాలతో ఒక్కసారిగా దాడి చేశారు. మరోవైపు లక్షల మంది ఆదివాసులు సైనికులుగా ఏర్పాటై హమస్ నగరాన్ని చుట్టు ముట్టారు. మరోవైపు ఉత్తర సిరియాకు చెందిన కొన్ని ప్రాంతాల ప్రజలు కూడ తిరుగుబాటు చేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైనిక సహాయం కొరకు హజ్రత్ ఉమర్ రజికు లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి కూఫా నుండి వెంటనే సైనిక బలగాలను సిరియాకు సహాయంగా పంపించాలని హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్‌కు ఆదేశాలు జారి చేశారు. ఆ ఆదేశాల మేరకు హజ్రత్ సఅద్ బిన్ అమర్ నాయకత్వంలో కూఫా నుండి ఒక సైనిక పటాలమును సహాయం కొరకు పంపించారు. అయినా కూడ రోమన్ సైన్యం మరియు ముస్లిం సైన్యం మధ్యలో చాలా పెద్ద వ్యత్యాసం గలదు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైనికులను ఉద్దేశిస్తూ విశ్వాస భరితమైన ఒక ప్రసంగాన్ని ప్రసంగించారు. అందులో వారు ఇలా తెల్పినారు: ఓ ముసల్మానులారా! ఈ రోజు మిమ్ములను మీరు పటిష్టం చేసుకోండి, ప్రణాలతో బయటపడినచో ఈ దేశం మరియు ఈ దేశ సంపద మీకు లభిస్తుంది. ఒకవేళ మీరు మృతి చెందినచో అమరత్వపు కీర్తి మీకు లభిస్తుంది. అన్యారాధ రహితముగా మృతి చెందు వ్యక్తులు స్వర్గములో ప్రవేశించుతారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని సాక్ష్యమిస్తున్నాను. ఈఉపన్యాసం తరువాత ఇరువర్గాల మధ్య యుద్ధం ప్రారంభమైనది. యుద్ధం ప్రారంభమైన కొద్ది సమయానికే రోమన్ సైనికులు ముసల్మానుల దాడికి విలవిలలాడిపోయారు. సిరియా సరిహద్దు ప్రాంతంలో మర్జుద్దిబాజ్ అనే ఒక నగరం గలదు. ఆ నగరానికి 10 మైళ్ళ దూరంలో మసీసా అనే ఒక లోతట్టు ప్రాంతం గలదు. ముసల్మానుల దాడికి తట్టుకోలేక రోమన్ సైన్యం ఆ లోతట్టు ప్రాంతం వరకు పారిపోయి తల దాచుకుంది. ఆ తరువాత ఖైసర్ మరల ఏనాడు కూడ సిరియాను స్వాధీన పర్చుకోవడం కోఎలాంటి ప్రయత్నం చేయలేదు. (అష్రా ముబష్షిర, బషీర్ సాజిద్ సాహెబ్, పుట 816-817, అల్ బదర్ పబ్లికేషన్ ఉర్దూ బాజార్, లాహోర్ 2000) (సీరస్సహాబ, రచయిత మోహినొద్దీన్ నద్వీ, సంపుటి 2, పుట 131, దారుల్ ఇషాఅత్ ఉర్దూ బాజార్, కరాచి పాకిస్తాన్) (ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 118, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

తావూన్ అమ్వాస్: బైతుల్ ముఖద్దస్ మార్గంలో రమ్లా అనే ప్రాంతం నుండి ఆరుమైళ్ళ దూరంలో ఉన్నటు వంటి లోతట్టు ప్రాంతం పేరు తావూన్ అమ్వాస్. తావూన్ అనే వ్యాధి ఆ ప్రాంతం నుండే ప్రారంభమైనది. అందుకే ఆ ప్రాంతానికి తావూన్ అమ్వాస్ అని పేరు వచ్చినట్లు చారిత్రక గ్రంథాలలో పేర్కొనడం జరిగింది. ఆ వ్యాధి వలన సిరియాలో లక్షలాది మంది మృత్యువాత పడ్డారు. కొందరు మాత్రం 25 వేల మంది మాత్రమే మృత్యువాత పడ్డట్లు పేర్కొన్నారు. ఈ విషయం బుఖారికి చెందిన ఒక కథనము ద్వారా మనకు స్పష్టముగా తెలుస్తుంది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెల్పినారు: సిరియా మరియు హిజాజ్ దేశాల సరిహద్దులో తబూక్ అనే ఒక నగరం గలదు. ఆ నగరం మదీనా నుండి 13 రాత్రుల ప్రయాణ దూరంలో గలదు. పురాతన గ్రంథాలను చూసినచో సుమార్ వెయ్యి మైళ్ళ దూరంలో ఉన్నట్లు తెలుస్తుంది. అక్కడే సుర్గ్ అనే మరొక నగరం గలదు. హజ్రత్ ఉమర్ రజి సుర్గ్ అనే ఆ నగరానికి చేరుకోగా, సైన్యాధ్యక్షులైన హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరియు వారి మిత్రులు హజ్రత్ ఉమర్ రజిను కలిసారు. వారు సిరియాలో తావూన్ వ్యాపించినట్లు హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. ఈ విషయంలో సలహాలు సంప్రదింపులు జరుపుటకు ప్రారంభ కాలపు అనుచరులను అహ్వానించారు. హజ్రత్ ఉమర్ రజి వారిని సంప్రదించగా, ముహాజిర్ అనుచరులలో భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. కొందరు సైన్యాన్ని వెనుకకు పంపించకూడదని అభిప్రాయాలను వ్యక్తపరుచగా, మరి కొందరు మాత్రం సైన్యంలో అనుచరులు కూడ ఉన్నారు, కావున వారిని ఇలాంటి వ్యాధికి బలి చేయడం సమంజసం కాదని వారించారు. పిలిపించిన ముహాజిర్లను హజ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి పంపించలేదు. పైగా వారు రజి అన్సార్‌లను ఆహ్వానించి ఈ విషయంలో సంప్రదింపులు జరుపగా, అన్సారులలో కూడ ముహాజిర్ల వలే భిన్నాభిప్రాయాలు ఏర్పాడ్డాయి. అందుకు హజ్రత్ ఉమర్ రజి అన్సార్‌లను అక్కడి నుండి పంపించారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మక్కా విజయం తరువాత ఇస్లాంను స్వీకరించి మదీనా ప్రస్థానం చేసిన

ఖురైష్ తెగలోని అనుభవజ్ఞులను ఆహ్వానించారు. వారందరు సైన్యాన్ని తీసుకొని వెనుకకు తిరిగి వెళ్ళిపోవాలని, అట్టి వ్యాధిగల ప్రాంతాలకు సైన్యాన్ని తీసుకవెళ్ళ కూడదని ముక్త కంఠంతో అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి సైన్యాన్ని తిరుగు ప్రయాణం చేయాలని ఆదేశించారు. అప్పుడు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి దైవ నిర్ణయానికి భయపడి పారిపోవడం సబబేనా ? అని హజ్రత్ ఉమర్ రజిను ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ అబై ఉబైదహ్! రజి ఈ ప్రశ్న నీవు గాకుండా మరెవరైన అడిగినచో బాగుండేది. నిజమే మనం దేవుని ఒక నిర్ణయానికి భయపడి, దేవుని మరోక నిర్ణయం వైపు వెళ్ళుచున్నాము అని హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు సమాధానం ఇచ్చారు. ఆపై మరల ఇలా అన్నారు: ఒకవేళ నీ వద్ద ఒంటెలు ఉన్నచో వాటిని మేపుటకు నీవు ఒక కంచెకు వెళ్ళినప్పుడు ఆ కంచెలో ఒక వైపు పచ్చి గడ్డి, మరోవైపు ఎండు గడ్డి ఉన్నచో పచ్చిగడ్డి ఉన్నచోట నీవు నీ ఒంటెలను మేపుకోవా?. అప్పుడు పచ్చి గడ్డి మేపడం దైవ నిర్ణయమే అవుతుంది, ఎండు గడ్డి మేపడం కూడ దైవ నిర్ణయమే అవుతుంది. కథకుడు మరల ఇలా తెల్పినాడు: అంతలోనే అక్కడికి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి చేరుకున్నారు. ఇతర కారణాల వలన వారు రజి ముందుగా అక్కడికి చేరుకోలేక పోయారు. కావున వారు ఈ సమస్యకు పరిష్కారం తన వద్ద ఉన్నదని తెల్పినారు. ఏ ప్రాంతములోనైన వ్యాధులు ప్రభలుచున్నట్లు మీకు తెలిసినచో ఈ ప్రాంతానికి మీరు వెళ్ళకూడదు, ఒకవేళ వ్యాధులు ప్రభలిన ప్రాంతంలోనే మీరు ఉన్నచో అట్టి ప్రాంతం నుండి తప్పించుకొని మీరు ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ తెలియజేశారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పినారు. ఆపై సైన్యాన్ని తీసుకొని అక్కడి నుండి మదీనాకు బయలు దేరారు. (సహి బుఖారి, కితాబు తిబ్, బాబ్ మా యుజ్‌కిర్ ఫిత్తావూన్, హదీస్ నెం, 5729) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 177-178, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 239, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

తావూన్ అమ్వాస్ ను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక చోట ఈ విధముగా తెల్పినారు: హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు సిరియాకు బయలు దేరిన సమయంలో అక్కడ అంటువ్యాధులు ప్రభలసాగాయి. అట్టి అంటు వ్యాధికి తావూన్ అమ్వాస్ అని నామకరణం చేయడమైనది. ఆ సందర్భములోనే హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరియు ఇతర సైన్యాధికారులు హజ్రత్ ఉమర్ రజిను స్వాగతించారు. ఆ సమయంలో అక్కడ ఉన్నటు వంటి అనుచరులు సిరియాలో అంటువ్యాధులు ప్రభలుచున్నాయి, కావున మీరు మదీనాకు తిరిగి వెళ్ళిపోవడమే శ్రేయస్సుకరమని సలహాలు ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి వారి సలహాలను గౌరవిస్తూ అక్కడి నుండి మదీనాకు తిరుగు ప్రయాణానికి సిద్ధపడ్డారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అన్ని విషయాలలో బాహ్యాముగానే జోక్యం చేసుకునేవారు. వారికి ఈ విషయంను గూర్చి తెలియగానే మీరు దైవ నిర్ణయంనకు భయపడి ఇక్కడి నుండి పారిపోవుచున్నారా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నేను దైవ నిర్ణయానికి భయడుచూ, దైవ రక్షణలోకి వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు. అనగా అల్లాహ్ తాలా యొక్క తీర్మాణాలు కొన్ని సాధారణముగా ఉంటాయి, మరి కొన్ని ప్రత్యేకమైనవిగా ఉంటాయి. ఆ రెండు దైవ తీర్మాణాలే. కావున నేను ప్రత్యేక తీర్మాణాల నుండి సాధారణ తీర్మాణాల వైపు వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు. చారిత్రాత్మక గ్రంథాలలో ఈ

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

విధముగా గలదు: హజ్రత్ ఉమర్ రజికు తావూన్ గూర్చి తెలియగానే అక్కడి ప్రజలను ఏకం చేసి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. అనగా గతంలో కూడ సిరియాలో ఇలాంటి అంటువ్యాధులు ప్రభలినాయి, కావున ఆ సమయంలో అక్కడి ప్రజలు ఎలాంటి జాగ్రతలు తీసుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అందుకు అక్కడి ప్రజలు ఇలాంటి వ్యాధులు వ్యాపిస్తున్నప్పుడు ఆ ప్రాంత ప్రజలు నగరాలలో కాకుండా జనాభా రహిత ప్రాంతాలకు వలస వెళ్ళిపోయేవారు. వ్యాధి ప్రభావం పూర్తి స్థాయిలో తగ్గిపోయాక తిరిగి వారి వారి గృహాలకు వచ్చేవారు అని సమాధానం ఇచ్చారు. వారి అభిప్రాయాల వైపు సూచిస్తూ హజ్రత్ ఉమర్ రజిఇలా అన్నారు: దేవుని రెండు చట్టాలు గలవు. ఒకటి సాధారణమైనది, రెండవది ప్రత్యేకమైనది. సాధారణమైనదనగా, అంటువ్యాధులు ప్రభలుచున్న ప్రాంతాల నుండి జనాబా రహిత ప్రాంతాలకు వెళ్ళినచో వారికి స్వస్థత చేకూరుతుంది. ఇది కూడ దేవుని చట్టమే, కావున నేను దేవుని చట్టానికి వ్యతిరేకముగా నడుచుకోలేను. అందుకే దేవుని ప్రత్యేక చట్టము నుండి సాధారణ చట్టమువైపు వెళ్ళుచున్నాను అని హజ్రత్ ఉమర్ రజి సమాధానం ఇచ్చారు. అనగా దేవుని ప్రత్యేక చట్టము నుండి సాధారణ చట్టము వైపు వెళ్ళుచున్నాను కాని పారిపోవడం లేదని తెలిపారు. నేను కేవలం ఒక చట్టము నుండి మరొక చట్టము వైపు వెళ్ళు చున్నాను కాని పారిపోతున్నాను అని మాత్రం మీరు అనలేరు. (తఫ్సీరే కబీర్, సంపుటి5, పుట 170-171).

హజ్రత్ ఉమర్ రజి మదీనాకు చేరుకున్నారు, కాని సిరియాలో అంటువ్యాధులు ప్రభలుచున్నందున వారిలో భయాందోళనలు కలుగసాగాయి. హజ్రత్ ఉమర్ రజి ఒకరోజు హజ్రత్ అబూఉబైదహ్ రజికు ఈ విధముగా ఒక లేఖ వ్రాసారు: దాని సారంశమేమనగా, నాకు నీతో ఒక ముఖ్యమైన పని యున్నది, కావున ఈ లేఖ అందగానే నీవు వెంటనే మదీనాకు రాగలవు, ఒకవేళ ఈ లేఖ రాత్రి సమయంలో మీకు అందినచో ఉదయం వరకకు వేచి చూడకుము, ఒకవేళ ఉదయం వేళ అందినచో సాయంత్రము కొరకకు వేచి చూడకుము అని గలదు. హజ్రత్ అబూఉబైదహ్ రజి ఆ లేఖను చదివిన తరువాత అమీరుల్ మోమినీన్ ఏ పని మీద నన్ను రమ్మంటున్నారో నాకు అర్థమైనది, అల్లాహ్ తాలా హజ్రత్ ఉమర్‌రజిను కరుణించుగాకా!, అంతరించు నట్టి ఉనికిని అంతరించకుండా అడ్డుకొనుటకు వారు రజి ప్రయత్నిస్తున్నారు అని తెలిపారు. పైగా హజ్రత్ ఉమర్ రజి ఎందుకు ఆందోళన చెందుతున్నారో అర్థం చేసుకున్నారు. కావున ఆ లేఖకు సమాధానము ఈ విధముగా వ్రాసి పంపారు. ఓ అమీరుల్ మోమినీన్! మీ ఆందోళనను నేను అర్థం చేసుకున్నాను, నన్ను మదీనాకు రమ్మని ఆదేశించకండి, నన్ను ఇక్కడే ఉండనీయండి, ముస్లిం సైనికులలో నేను ఒకడిని అని నేను భావించుకుంటున్నాను. దైవ నిర్ణయం మేరకు జరుగుతుంది. దైవ నిర్ణయానికి నేను నా ముఖాన్ని ఎలా చాటు వేయగలను అని వ్రాసారు. హజ్రత్ ఉమర్ రజి ఆ లేఖను చదివి చాలా ఏడ్చారు. ఆ సమయంలో ముహాజిర్లు కూడ అక్కడే కూర్చొని ఉన్నారు. ఆ ఏడుపును చూసి ఓ అమీరుల్ మోమినీన్! హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మృతి చెందారా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి లేదు, కాని బహుశా అదే జరుగవచ్చును అని సమాధానం ఇచ్చారు. (సీర అల్లాముల్ నబ్లా, సంపుటి 1, పుట 18-19, అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, మోఅస్సస తుర్రిసాలతు బెహ్‌రూత్ లిబ్నాన్1996).

హజ్రత్ ఉమర్ రజి మరల హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి కు " కనీసం ముస్లిం సైనికులనైన ఆ ప్రాంతం నుండి స్వచ్ఛమైన గాలి కల్గినటు వంటి మరొక ప్రాంతానికి తీసుకెళ్ళుము" అని లేఖ వ్రాసారు. ముస్లిం

| **ఇమామ్ వాఖ్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

సైనికులలో ఎవరైన అట్టి అంటువ్యాధితో అమరుడైనచో తాను కూడ అమరుడనే కావాలని హ(జ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి దుఆ చేసేవారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: ఆ సమయంలో వారు రజి ఈ విధముగా దుఆ చేసేవారు: ఓ అల్లాహ్! అబూ ఉబైదహ్ రజి కుటుంబానికి అందులో అనగా అమరత్వంలో భాగాము లేదా? అని ఏడ్చేవారు. ఒకరోజు హ(జ్రత్ అబూ ఉబైదహ్ చిటికన వ్రేలుకు కురుపు అయింది. దానిని చూసి ఈ చిన్న కురుపుయే పెద్దది అవుతుంది, ఆ తరువాత ఇదే శరీరమంత వ్యాపిస్తుంది అనే నమ్మకం నాకు అల్లాహ్‌పై ఉన్నదని వారు రజి అన్నారు.

అర్‌బాజ్ బిన్ సారియా ఇలా ఉల్లేకించారు: హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజి అంటువ్యాధికి గురైనప్పుడు నేను వారిని పరామర్శించుటకు వెళ్ళాను. ఆ సమయంలో హ(జ్రత్ అబూ ఉబైదహ్ నాతో ఇలా అన్నారు: అంటువ్యాధితో మరణించువారు, కడుపు నొప్పితో మృతి చెందువారు, నీటిలో మునిగి చనిపోవు వారు, ఇళ్ళుకూలి మరణించువారు అమరులుగానే కీర్తింపబడుతారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజి తమ చివరి క్షణాలలో ప్రజలను ఉద్దేశించి ఈ విధముగా ప్రసంగించారు: ఓ ప్రజలారా! నేను మీకు ఒక విషయాన్ని తెల్పుచున్నాను. అదేమనగా, క్రమం తప్పకుండా నమాజ్‌ను సల్పండి, జకాత్‌ను చెల్లించండి, రమజాన్ మాసపు ఉపవాస దీక్షలను పాటించండి. హజ్ మరియు ఉమ్రా యాత్రలను కొనసాగించండి. ఒకరితో మరొకరు మంచిని పంచుకోండి, మీ అధికారుల శ్రేయస్సును ఆశించండి. వారిని మోసం చేయకండి, మహిళలు మిమ్ములను మీ బాధ్యతల నుండి విస్మరింపజేయునట్లు ఆదమర్చి ఉండకుము. మానవుడు ఈ ప్రపంచములో వెయ్యి సంవత్సరములు జీవించియున్నప్పటికి చివరికి ఏదో ఒక రోజు నేను వెళ్ళుచున్నట్లుగానే పరలోకమునకు వెళ్ళవలసి యుండును. ఆదామ్ కుమారులకు అల్లాహ్ తాలా మరణాన్ని ప్రసాదించాడు. ప్రతి ఒక్కరు మరణిస్తారు, కాని మరణానికి సిద్ధముగా ఉండువారు, ప్రళయ దినము కొరకు సన్నహాలు చేసుకొను వారే వివేక వంతులు. అమీరుల్ మోమినీన్‌కు నా సలాంలు తెల్పండి, నేను నా న్యాసములన్నింటిని నెరవేర్చినానని కూడ తెలియజేయండి. మరల హ(జ్రత్ అబూఉబైదహ్ రజి ఇలా తెలిపారు. నా అభిష్టం మేరకు నన్ను ఇక్కడే సమాధి చేయండి. అలా వారి రజిని వారి అభిష్టం మేరకే అర్దాన్ ప్రాంతంలోని బేసాన్ లోతట్టు ప్రాంతంలో సమాధి చేశారు. మరి కొన్ని కథనాల ప్రకారం హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజి జాబియా నుండి బైతుల్ ముఖద్దస్‌కు నమాజ్ కొరకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. మరి కొన్ని కథనాలలో వారు సిరియా దేశంలోని ఫిహల్ ప్రాంతంలో మృతి చెందగా బెసాన్ ప్రాంతంలో వారిని సమాధి చేసినట్లు గలదు. హ(జ్రత్ అబుఉబైదహ్ రజి మరణదశలో ఉన్నప్పుడు హ(జ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను తమ ప్రతినిధిగా నియమించారు. హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజి మృతి చెందినప్పుడు హ(జ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ప్రజలతో ఇలా అన్నారు: ప్రజలారా! ఈ రోజు మన నుండి ఒక మహోన్నతమైన వ్యక్తి దూరమైపోయాడు. వారు మనస్సు ఇతరుల కంటే ఎంతో స్వచ్ఛమైనది. కుట్రలు, కుతంత్రాలు లేని మనస్థత్వం వారిది. అందరిని ప్రేమించేవారు, వారి లాంటి గొప్ప శ్రేయోభిలాషిని నేను ఎక్కడ మరొకరిని చూడలేదు. అల్లాహ్ తాలా వారిపై తన కరుణను కురిపించాలని దుఆ చేయండి. (రోషన్ సితారే, గులాం బారిసైఫ్ గారు, సంపుటి 2, పుట 31-33) (సీర అల్లాముల్ నబ్లా, సంపుటి 1, పుట 22-23, అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, మోఅస్ససతు (రిసాలతు, బెహ్‌రూత్ లిబ్నాన్ 1996)

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

హ(జ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి హి(జ్రి 18వ సంవత్సరములో మృతి చెందారు. మృతి చెందునాటికి వారి వయస్సు 58 సంవత్సరాలు. (ఇస్తియాబ్, సంపుటి 2, పుట 343, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2010).

ఒకసారి హ(జ్రత్ ఉమర్ రజి హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజికు నాలుగు వేల దిర్హములను, నాలుగు వందల దీనారులను పంపిస్తూ వాటిని వారు ఏమి చేయుదురో గమణించండి అని తన సేవకుడికి తెలిపారు. ఆ సేవకుడు ఆ ధనమును తీసుకొని హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజికు వద్దకు చేరగా, వారు ఆ ధనము మొత్తాన్ని ప్రజలకు పంచి పెట్టారు. ఆ సేవకుడు మొత్తం విషయాన్ని హ(జ్రత్ ఉమర్ రజికు తెలియజేశాడు. అందుకు హ(జ్రత్ ఉమర్ రజి అల్లాహ్ తాలా ఇస్లాంలో హ(జ్రత్ అబూ ఉబైదహ్ రజి వంటి వారిని పుట్టించాడని అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పినారు.

హ(జ్రత్ ఉమర్‌రజి ఒకసారి తమ మిత్రులతో మీకు ఏమి కావాలో కోరుకోండి అని ప్రశ్నించగా, వారిలో ఒకరు నా ఇళ్ళు బంగారంతో నిండిపోయినచో నేను దైవ మార్గంలో దానిని ఖర్చు చేయుదును, అదే విధముగా దాన ధర్మాలు చేయుదును అని సమాధానం ఇచ్చారు, మరొకరు నా ఇళ్ళు వజ్రవైడుర్యాలతో నిండిపోయినచో నేను వాటిని దైవ మార్గంలో ఖర్చు చేయుదును, దానధర్మాలు చేయుదును అని సమాధానం ఇచ్చారు. ఇంకా ఏమి కావాలో కోరుకోండి అని హ(జ్రత్ ఉమర్ రజి వారిని ప్రశ్నించగా, అందుకు వారు ఓ అమీరుల్ మోమినీన్ ! ఏం కోరుకోవాలో మాకు తెలియడం లేదని వారు సమాధానం ఇచ్చారు. అందుకు హ(జ్రత్ ఉమర్ రజి నా కోరిక ఏమిటనగా, నా ఇంట్లో హ(జ్రత్ అబూ ఉబైదహ్‌బిన్ జర్రాహ్ రజి, హ(జ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హ(జ్రత్ సాలిం మౌలా రజి, హ(జ్రత్ అబూ హుజైఫా రజి, హ(జ్రత్ హుజైఫా బిన్ యమన్ రజి వంటి వారు జన్మించినచో ఎంత బాగుండెనో అని తమ ఆకాంక్షను తెలియజేశారు. అనగా వీరు చాలా గొప్పవారు. (అల్ ముస్తద్రికుల్ అలా సహీహైయిన్, సంపుటి 3, పుట 252, హదీస్ 5005, కితాబు మఅరుఫతుస్సహాబ, జికర్ మనాకిబ్ సాలిం, మౌలా అబి హుజైఫా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

ఎంతో గొప్ప అదృష్టవంతులు. వారు ఈ ప్రపంచములో కూడ దైవ ప్రీతిని పొందారు, పరలోకంలో కూడ దైవ ప్రీతిని పోందుతారు. ఇక్కడితో హ(జ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ప్రస్తావన ముగిసిపోయింది.

ఇప్పుడు నేను కొన్ని జనాజ నమాజ్‌లను చదువించెదను. వారి వివరణలు ఇలా గలవు: మొదటి జనాజ అమరులైన మన ప్రియమైన ప్రొఫేసర్ డాక్టర్ నయీమొద్దీన్ ఖటక్ గారు తండ్రి ఫజల్ దీన్ ఖటక్ గారు, పేషావర్ జిల్లాకు చెందినవారు, కొన్ని రోజుల క్రితం అమరులైనారు. అక్టోబర్ 5వ తేదిన, మధ్యాహ్నం ఒకటిన్నరకు వ్యతిరేకులు తుపాకితో కాల్చి అమరుడిని చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. సుమారు ఒకటిన్నరకు వీరు బోధిస్తున్నటు వంటి సుపీరియర్ కాలేజి నుండి ఇంటికి వెళ్ళుచుండగా, రెండు మోటర్‌సైకిళ్ళపై ఇద్దరు వ్యక్తులు వీరిని వెంబడించి తుపాకితో కాల్చి చంపారు. అలా వారు అమరులైనారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడికి 56వ సంవత్సరాలు. గత 25 సంవత్సరాలుగా వీరు కళాశాలలో బోధిస్తు వస్తున్నారు. వీరు ఖాయిదే ఆజం యునివర్సిటిలో ఎంఫిల్ పూర్తి చేసారు. ఆ తరువాత స్కాలర్ షిప్‌పై చైనాకు వెళ్ళారు. అక్కడ మైక్రొను వైరుమెంట్ బయోలాజిలో పిహెచ్‌డి పూర్తి చేశారు. ఆ తరువాత ఇస్లామీయ కాలేజి యూనివర్సిటిలో సేవలందిస్తూ వచ్చారు. పేషావర్ యూనివర్సిటిలో కూడ సేవలందించారు. పిహెచ్‌డి ప్యానల్‌లో వీరు కూడ సభ్యులు. అనగా విద్యార్థుని విద్యార్థులను ఇంటర్వూచేయు కమిటి సభ్యులు. పాకిస్తాన్‌కు చెందిన అనేక విద్యాసంస్థలు వారిని ప్రసంగాల కోసం ఆహ్వానించేవారు. వీరు విద్యాశాఖతోనే అధికముగా అనుసంధానమై ఉన్నారు.

వారి కుటుంబంలో వారి దాదా (తాతా) కర్క్ జిల్లాకు చెందిన రుకునొద్దీన్ ద్వారా అహ్మదియ్యత్ వ్యాపించింది. వారి బాపమ్మ గౌ॥ బీబీ నూర్ నామా గారు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. బీబీనూర్ నామా గారి తండ్రిపేరు షీర్ జమాన్ గారు. వీరు హ(జ్రత్ మసీహ్ మౌవూద్

అలైహిస్సలాం గారి అనుచరులు. వారు ఖాదియాన్ నుండి వెళ్ళుచుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చొక్కా కూడ వారికి బహుమతిగా అనుగ్రహించడం జరిగింది. ఆ భాగ్యమును నేటి వరకు వారి కుటుంబ సభ్యులు కాపాడుకుంటూ వచ్చారు. అమరుని తండ్రి ఫజల్ దీన్ గారు లైవ్‌స్టాక్‌లో పశువుల వైద్యులుగా పని చేసేవారు. ఆపై వారు డిప్యూటి డైరెక్టర్ స్థాయి నుండి పదవి విరమణ చేశారు. ప్రముఖ కవి. అమరుని తల్లి గారు గౌ॥ మహబూబతుర్రహ్మాన్ గారు విద్యాశాఖలో డిప్టి డైరెక్టర్‌గా సేవలందించారు. చాలా సంవత్సరాల వరకు వారి కుటుంబం తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అమరుడి మామ గారైన బషీర్ అహ్మద్ అడ్వకేట్ గారు అచీన్ పాయాన్ సదర్‌గా సేవలందించారు. వీరు 2019లో పేషవర్‌లో అపహరించబడ్డారు. నేటి వరకు వారిని గూర్చిన ఎలాంటి సమాచారం లేదు. అన్వేషణ కూడ చేయలేదు. అమరులు అనేక విశిష్టతలను కల్గినవారు. వీరు చాలా విద్యావంతులైన జమాఅత్ సేవకు పిలిచినప్పుడు సెక్యూరిటిగా కూడ సేవలందించుటకు ముందకు వచ్చేవారు. ఆతిథ్యం వారి చాలా ప్రత్యేక విశిష్టతలలో ఒకటి. సానుభూతి, పేదలకు సహాయం చేయడం, కుటుంబ సభ్యులందరితో ప్రేమగా ఉండడం, విద్యవైపు ప్రత్యేకముగా ప్రోత్సహించడం. అహ్మదీ బాలబాలికలకు చదువువైపు పదే పదే ఆసక్తిని పెంచడం వంటివి వారి ప్రత్యేకతలు. వారి పిల్లలను కూడ ఉన్నత చదువులు చదువించారు. అమరుని భార్య సఅదియా బుష్రా గారు ఈ విధముగా వ్రాసారు: ఈ అమరులు వీరమరణం పొందుటకు ఒక వారం రోజుల ముందు రబ్వాలోని బెహిస్తి మక్బరాకు వెళ్ళినప్పుడు నేను కూడ ఇక్కడ సమాధి చేయబడినచో ఎంత బాగుండునో అని ముందుగా అన్నారు, ఆ తరువాత అంతటి అదృష్టం మనకు ఎందుకు లభిస్తుంది అని కూడ అన్నారు. మొత్తానికి అల్లాహ్ తాలా వారి కోరికను ఈ విధముగా నెరవేర్చినాడు. వారిని రబ్వాలోనే సమాధి చేయడం జరిగింది. అమరుని తోడల్లుడు డా॥ మునీర్ అహ్మద్ ఖాన్ గారు ప్రస్తుతం తాహిర్ హార్ట్ ఇన్స్టూట్యూట్‌లో సేవలందిస్తున్నారు వారు ఇలా వ్రాసారు: అమరుడు వారికి ఒకసారి ఇలా తెల్పినారు: ఒక వ్యతిరేక ప్రొఫెసర్ అమరుని మరియు అమరుని కుటుంబ సభ్యుల ఫోటోను వ్యతిరేకులకు పదే పదే చూపించేవాడు. వారిని హతమార్చాలని కూడ వారిని ప్రలోభాలకు గురి చేసేవాడు. వారి ఇంటి ముందు కూడ వారికి వ్యతిరేకముగా బ్యానర్‌లు కట్టినారు. మరల డాక్టర్ గారు ఇలా అన్నారు. అమరత్వానికి వారం రోజుల ముందు మా ఇంటికి వచ్చినప్పుడు భోజనం చేయండి అని పిలువడం జరిగింది. అందుకు వారు లేదు లేదు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లంగర్ ఖానలో భోజనం చేస్తాను. అక్కడి శుభములు, అక్కడి అదృష్టం మరెక్కడ దొరుకుతుంది అని అన్నారు. మరోసారి వచ్చినప్పుడు భోజనం చేస్తాను అని చెప్పి వెళ్ళిపోయారు. అమరుని కుటుంబంలో సాదియా నయీం సాహేబా, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు గలరు. పెద్ద కూతురు వివాహమైనది. మిగిలిన ఇద్దరు కుమార్తెలు చదువుకుంటున్నారు. ఒక కుమారుడు ఇంజనీర్ కాగా, మరొక కుమారుడు ఫస్ట్ ఇయర్ విద్యార్థి. కలీమొద్దీన్ ఖటక్ ఇంజనీర్ కాగా, నూరొద్దీన్ ఖటక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి. అమరుని మరొక బంధువు నవీద్ అహ్మద్ గారు పేషావర్‌లో అమీర్ జమాఅత్‌గా సేవలందిస్తున్నారు. వారు కూడ అమరునికి తోడల్లుడు. అల్లాహ్ తాలా అమరుడిని కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!. వారి కుటుంబ సభ్యులకు సహనంను ఓర్పును ప్రసాదించుగాకా!.

రెండవ జనాజ ఉసామా సాదిఖ్ తండ్రి ముహమ్మద్ సాధిఖ్ గారిది. వీరు జామిఅ అహ్మదియ్య జర్మని విద్యార్థులు. కొన్ని రోజుల క్రితం రాయిన్ నదీలో మునిగి చనిపోయారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అమరుని వయస్సు మృతి చెందునాటికి 20 సంవత్సరాలు. పాకిస్తాన్‌లోని చెక్‌సిందర్, గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారు. సోదర సోదరీమణులలో అందరి కంటే చిన్నవారు. వారి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులతో పాటు ఐదుగురు సోదరీమణులు, ఒక సోదరుడు గలరు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు కాలంలో వారి తాతా గారి వలన వచ్చింది. వారు తాతా గారు తన ఇద్దరు సోదరులతో కలసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. తరువాత కాలంలో ఇతర సోదరులు అహ్మదియ్యత్‌ను వీడినారు కాని ఈ అమరుని తాతా గారు మాత్రం అహ్మదియ్యత్‌పైనే స్థిరముగా ఉన్నారు. వారి అమ్మమ్మగారి కుటుంబంలో వారి ముత్తాత హజ్రత్ షా ముహమ్మద్ మరియు వారి తండ్రి గారు హజ్రత్ లంగర్ ముహమ్మద్ గారి ద్వారా వచ్చింది. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వీరు 1903లో జీహ్‌లంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తముపై బైఅత్ చేశారు. 1989లో చెక్ సికిందర్‌లో జమాఅత్ పరిస్థితులు అనుకూలంగా లేకుండెను. అహ్మదీయులకు వ్యతిరేకముగా పెద్ద పెద్ద ర్యాలీలు తీశారు. ఆ సమయంలో ఈ అమరుని తల్లిదండ్రులకు చాలా వ్యతిరేకతను ఎదుర్కొవలసి వచ్చింది. ఆ సమయంలో వారి తల్లిని చాలా హింసించారు. వారి తండ్రి సాదిఖ్ గారిపై తప్పుడు కేసు పెట్టారు, సుమారు 7 సంవత్సరాలు వరకు ఆ కేసు నడిచింది. ఆ తరువాత వీరు జర్మనీకి వచ్చారు. ప్రాథమిక విద్యను వారు పాకిస్తాన్‌లోనే పూర్తి చేశారు. ఇక్కడికి వచ్చిన తరువాత ఈ అమరుడు జామిఅలో చేరినాడు. మొన్ననే జామిఅ అహ్మదియ్య మూడవ సంవత్సరపు తరగతిని పూర్తి చేశారు. మొత్తానికి అల్లాహ్ తాలా విధి ఈ అమరుడిని తన వైపు పిలుచుకుంది.

వారి తండ్రి గారు ఈ విధముగా తెలిపారు: అమరుని ఎంత పొగిడిన తక్కువే. ఎందుకనగా వారు చిన్న వయస్సులోనే పెద్ద పెద్ద కార్యములు చేసిచూపారు. వారు విద్యార్థి దశలోనే ఉంటూ ఎంతో చురుకుగా వ్యవహరించే వారు. ఎక్కువ సమయం చదువుకే కేటాయించేవారు. కరోనా వలన ఆరు నెలల పాటు ఇంట్లోనే ఉన్నారు. సామూహిక నమాజ్‌లతో పాటు రమజాన్ మాసపు ఉపవాసాలన్ని పూర్తిగా పాటించారు. అంతేగాకా నమాజ్‌కూడ చదువించే వారు. తరావీహ్ నమాజ్‌లను కూడ సామూహికముగానే చదువించే వారు. సెలవుల తరువాత మరల జామిఅకు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నారు. కాని ఇంతలోనే దేవునికి ప్రియమైనారు. అమరుని తల్లి ఈ విధముగా తెలిపారు: అనేక విశిష్టతలు కల్గినవారు, ప్రతి పనిని ఎంతో బాధ్యతతో పూర్తి చేసేవారు. త్వరగా పూర్తి చేయుటకు ప్రయత్నిస్తారు. సాధారణ మనస్తత్వం. చాలా తక్కువ మాట్లాడేవారు. అవసరం ఉన్నప్పుడే మాట్లాడేవారు. తల్లిదండ్రుల పట్ల పూర్తి విధేయత చూపేవారు. దృఢ సంకల్పం గలవారు, శ్రద్ధ గలవారు. వివిధ బాషలలో నైపుణ్యం సాధించుటకు ప్రయత్నించేవారు. ఇందుకోసం వారు అరబి, ఫార్సి, ఇంగ్లీష్, జర్మన్ వాటిపై శ్రద్ధను పెంచారు. జర్మనీ నేషనల్ తబ్లీఘ్ సెక్రటరి ఫరీద్ గారు ఈ విధముగా వ్రాసారు: ఉసామాలో చాలా విశిష్టతలు గలవు. ఎంతో ఆసక్తితో ప్రచారం చేసేవారు. తన మృతికి రెండు రోజుల ముందు కూడ ఉత్తర జర్మనిలో జమాఅత్ ప్రతులు పంచిపెట్టు కార్యక్రమములో పాల్గొన్నారు. జమాఅత్ లిటరేచర్ వంచిపెట్టు కార్యక్రమమునకు ఎన్నడు పిలిచిన కూడ వెనుకాడే వారు కాదు. ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారు. జర్మనీ జామిఅ నుండి విద్యాభ్యాసం పూర్తి చేసిన మురబ్బి సొహైబ్ నాసిర్ గారు ఇలా వ్రాసారు:. నా కంటే నాలుగు సంవత్సరాలు జూనియర్. కాని ప్రార్థనలలో వీరు మాకు ఆదర్శముగా ఉండేవారు. నమాజ్ కొరకు మస్జిద్‌లో ఎల్లప్పుడు మొదటి వరుసలోనే కనిపించేవారు. నమాజ్ కంటే ముందుగా మస్జిద్‌కు వచ్చి నవాఫిల్ సల్పేవారు. నమాజ్ తరువాత ఎక్కువ సమయం దుఆలలో తస్బీల్ గడిపేవారు. అందరి కంటే ముందు మస్జిద్‌కు వచ్చి, అందరి కంటే చివరిగా మస్జిద్ నుండి బయటికి వెళ్ళే విద్యార్థులలో వీరు ఒకరు. జుమా నమాజ్‌లో కూడ మొదటి వరుసలోనే కూర్చునేవారు. ఎంతో శ్రద్ధతో జామిఅ విద్యను అభ్యసించేవారు. అల్లాహ్ తాలా తన కరుణా, దయలను వారిపై కురిపించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి తల్లిదండ్రులకు, సోదర సోదరీమణులకు సహనంను ఓర్పును ప్రసాదించుగాకా!.

మరొక జనాజ నమాజ్ గౌ॥ సలీం అహ్మద్ మలిక్ గారిది. వీరు గతంలో ప్రభుత్వ విద్యాశాఖలో సేవలందిస్తూ వచ్చారు. ఆ తరువాత వారు పదవి విరమణ చేశారు. జామిఅ ప్రారంభించిన తరువాత వారు జామిఅలో ఉపాధ్యాయులుగా కూడ కొనసాగారు. సెప్టెంబర్ 24వ తేదీనా 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి

తాతా గారు హజ్రత్ మలిక్ నూరొద్దీన్ గారు మరియు తండ్రి మలిక్ అజీజ్ అహ్మద్ గారు ఇరువురు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు. వీరి తండ్రి గారి ఒక విషయాన్ని వీరి తల్లి ఈ విధముగా తెలిపారు: మలిక్ గారి కుటుంబంలో, వారి తాతా గారి తరుపు బంధువులలో అనేక మంది సభ్యులు ఏదో తెలియని వ్యాధికి గురై మృతి చెందారు. వీరి తల్లి గారు అనగా వారి బాపమ్మ బహుశా హకీం మౌలాన నూరోద్దీన్ గారికి పిల్లవాడి పరిస్థితిని గూర్చి వివరించారు. మౌల్వీ గారు వెంటనే వారి కుమారుడిని చూచుటకు వారి ఇంటికి వెళ్ళారు. బాలుడిని చూసి ఈ బాలుడు ప్రాణాలతో బయటపడడం చాలా కష్టం అని, కేవలం దుఆయే కాపాడుతుంది అని చెప్పారు. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరుకొని పరిస్థితిని గూర్చి వివరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ అక్సా మెట్ల వద్దనే కలిసారు. అక్కడే పరిస్థితిని గూర్చి వివరిస్తూ దుఆ కోసం అభ్యర్థించారు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇప్పుడే వెళ్ళి ఆ బాలుడిని చూసి వచ్చెదము పదా అని అక్కడి నుండి బయలుదేరారు. అలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఇంటికి వెళ్ళి ఆ బాలుడి నోదిటిపై చేయి పెట్టి, ఈ బాలుడు త్వరలోనే కోలుకుంటాడు అని అన్నారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ శుభముల వలనే ఆ బాలుడు స్వస్థత పొందాడు. అలా సలీం అహ్మద్ గారి తండ్రి 70 సంవత్సరాల వరకు జీవితాన్ని పొందారు.

సలీం మలిక్ గారు ప్రాథమిక విద్యను ఖాదియాన్‌లోనే పూర్తి చేశారు. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత వారు సియల్కొట్‌లో స్థిరపడ్డారు. అక్కడే కాలేజిలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఆ తరువాత కరాచిలో విద్యనభ్యసించారు. అలా వారు సైన్స్ సబ్జెక్ట్‌లో ప్రావీణ్యత పొందారు. 1960లో యు.కేకు వచ్చారు. ఇక్కడి రెడింగ్ యునివర్సిటిలో జ్యువాలజికల్ కెమిస్ట్రీలో చాలా సంవత్సరాల వరకు ప్రోఫేసర్‌గా పని చేశారు. ప్రారంభము నుండే యు.కే జమాఅత్‌కు చెందిన అనేక శాఖలలో జమాఅత్ సేవలందించారు. నేష్నల్ సెక్రటరి తాలీమ్ వ తర్బియత్‌గా సేవలందించారు. చాలా కాలం వరకు సెక్రటరి ఉమూరే ఖారిజా గా సేవలందించారు. జమాఅత్ ఇంటర్నేష్నల్ రిలిజీయన్స్ శాఖలో చాలా కాలం పని చేశారు. అహ్మదీయుల పరిస్థితులను గూర్చి తెలుసుకొనుటకు హుమన్ రైట్స్ అధ్వర్యంలో పాకిస్తాన్‌కు వెళ్ళి నివేదికను రూపొందించు అవకాశంను పొందారు. చాలా పెద్దగా అంతర్జాతీయ స్థాయిలో ఎక్స్‌ఫో అనేక దేశాలలో నిర్వహించేవారు. మలిక్ సాహెబ్‌కు 1992లో యు.కే మరియు స్పేయిన్‌లో జమాఅత్ బుక్ స్టాల్ ఏర్పాటు చేయు అవకాశం లభించినది. 1997లో జామిఅ అహ్మదియ్య స్థాపన కోసం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మతుల్లా అలైహి ఏర్పాటు చేసిన కమిటిలో మలిక్ గారు కూడ ఒక సభ్యుడు. అదే విధముగా యు.కేలో జామిఅ ప్రారంభించడాని కంటే ముందుగా ఏర్పాటు చేసిన అనేక కమిటీలలో కూడ మలిక్ గారు సభ్యులు. జామిఅ అహ్మదియ్య ప్రారంభించిన రోజులలో వీరిని చీఫ్ అడ్మినేస్ట్రేటర్ గా నియమించడం జరిగింది. ఈ బాధ్యతను వారు 2015 నవంబర్ 13 వ తేది వరకు చేపట్టారు. జామిఅ అహ్మదియ్య విద్యార్థులకు ఆంగ్లము, మరియు ఇస్లామీయ చరిత్రను బోధించు అవకాశం కూడ లభించినది. అలా వారు మృతి చెందు వరకు బోధించారు. ఇస్లామాబాద్ కొనుగోలు చేసినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహు తాలా గారి మార్గదర్శకంలో అక్కడ ఒక లైబ్రెరరి ఏర్పాటు చేయు భాగ్యమును కూడ పొందారు. దివంగతులు ఎంతో ధార్మికత గలవారు, నమాజ్, ఉపవాసాలను పాటించేవారు, చాలా ప్రేమాభిమానాలు కల్గి ఉన్నవారు. మహొన్నతులు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్య, ముగ్గురు కుమార్తేలు, అనేక మంది మనుమలు, మనుమరాలు గలరు.

వారి సోదరి కుమారుడు మియాఁ అబ్దుల్ వహ్హాబ్ గారు ఈ విధముగా వ్రాసారు: వారు మొదటిసారిగా 1960లో లండన్‌కు వచ్చినప్పుడు వారి తండ్రి మలిక్ అజీజ్ అహ్మద్ గారు వారికి ఈ విధముగా నచ్చుజెప్పారు. అజీజ్ అహ్మద్‌గారు అనారోగ్యముగా ఉన్నప్పటికి తన కుమారుడికి జాగ్రత చెప్పారు. ఆ జాగ్రతలు ఇవి. మొదటి జాగ్రత: జమాఅత్‌ను అనుబంధాన్ని ఎన్నడు వీడకూడదు. పశ్చిమ దేశాలకు వెళ్ళుచున్నందున అక్కడి రంగుల ప్రపంచములో మునిగి పోకూడదు. రెండవ జాగ్రత: చందాను సమయం ప్రకారం, పూర్తి నిబంధనతో చెల్లించవలెను. మనస్సును సంస్కరించుకొనుటకు ఇదొక చక్కటి మార్గం. మూడవ విషయు: ఎవరైన ఏదైన సహాయంను ఆర్జించినచో తిరస్కరించకూడదు. అతనికి సహాయం చేయడం వలన ఎలాంటి లటు ఏర్పడిన సహయపడుటకు ప్రయత్నించుము. కావున వారు వారి తండ్రిగారి సూచనలపై జీవితమంతయు ఆచరించారని చెప్పారు. మరల వారి సోదరి కుమారుడు ఇలా వ్రాసారు: ఈ విషయాలు వారు తెలుపలేదు, కాని తరువాత నా దృష్టిలోకి వచ్చాయి. ఒకసారి వారి చాలా దగ్గరి బంధువుకు కొంత డబ్బు అవసరం వచ్చింది. అప్పుడు తన ఇంటిని విక్రయించి వారి అవసరాన్ని తీర్చారు. కాని అల్లాహ్ తాలా మరల వారికి అనుగ్రహించాడు. అంతకన్న పెద్ద ఇల్లువారికి మరల లభించింది. విజ్ఞాన పరంగా కూడ వారు చాలా పండితులు. మొదట్లో నేను కూడ వారిని కలిసినప్పుడు వారిని ఒక సాధారణ అహ్మదీయులని, ఆంగ్లం బోధిస్తారని మాత్రమే భావించాను. వారి ఆంగ్ల భాషకూడ చాలా సరళముగా ఉంటుంది. ఆ తరువాత వారు స్వచ్ఛత, స్వాభిమానం, విధేయతలో చాలా గొప్ప స్థాయిని చేరుకున్నారని తెలిసింది. జమాఅత్ సేవలకు ఎల్లప్పుడు ముందుండేవారు. ఖిలాఫత్‌తో వారికి చాలా గొప్ప అనుబంధము గలదు. అభిమానం కూడ గలదు. విజ్ఞాన పరంగా చూసిన వారు నడుస్తున్న ఒక ఇంస్టైకోఫీడియా వంటి వారు. అన్ని అంశాలపై వారికి చారిత్రక పరిజ్ఞానం గలదు. ఇవియే గాకుండా ఆంగ్లము మరియు ఉర్దూ లిటరేచర్స్‌లో కూడ చాలా అవగాహన గలదు. వారు తమకు ఉన్న జ్ఞానంను గూర్చి ఎన్నడు ప్రచారం చేసుకోలేదు. ఇతరులను ధార్మిక మరియు ప్రాపంచిక విద్యను అభ్యసించాలని చాలా ప్రోత్సహించేవారు. రాజకీయ పరముగా, విద్యాపరముగా మరియు పాకిస్తాన్ కమిటిలో చాలా మంచి సంబంధాలు గలవు. అట్టి అనుబంధాలను వారు కేవలం జమాఅత్ ప్రయోజనాల కొరకే ఉపయోగించారు. దివంగతులు సెక్రటరి ఉమూరే ఖారిజగా సేవలందిస్తున్నప్పుడు వారు లార్డ్ ఏయుబురితో గట్టి అనుబంధాన్ని ఏర్పర్చుకున్నారు. వారి ద్వారానే మన జమాఅత్ సభ్యులకు లార్డ్ ఏయు బురిగారితో పరిచయం ఏర్పడింది. నేను మొదటి సారిగా పార్లమెంట్ హౌజ్‌ను సందర్శించు కార్యక్రమములో కూడ మలిక్ గారు ప్రత్యేక బాధ్యతను నిర్వహించారు.

మర్వాన్ సరూరు గల్ మురబ్బి సిల్‌సిలా అర్జెంటినా గారు ఈ విధముగా వ్రాసారు: వారికి ఉన్నటు వంటి పాండిత్యం వలన జామిఅలోని విద్యార్థులందరు ముఖ్యముగా నేను వారిని చాలా గౌరవించేవారము. కాని జామిఅ నుండి విడిపోయిన తరువాత వారు తమకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పర్చుకున్నారు. అర్జెంటినాలో నా నియామకం జరిగినప్పుడు వారు చాలా ఆనందపడ్డారు. ఆపై నీవు పైనియర్ ముబల్లిఘ్‌వు కావున నీవు చాలా కష్టపడాల్సి ఉంటుంది. జమాఅత్ పేరును నిలబెట్టాలి. సరైన పద్దతిలో ప్రచారం చేయాలి. ప్రత్యేకించి అక్కడి భాషను నేర్చుకో, పత్రికలలో నీ వ్యాసాలు ప్రచురించు స్థాయిలో నీ బాష పరిజ్ఞానం ఉండాలి. విజ్ఞాన విషయంలో చాలా ఆసక్తి ఉన్నది. విద్యార్థులకు తమ ఇంట్లో విందు ఇచ్చేవారు. ఆ తరువాత వారిని తమ గ్రంథాలయానికి తీసుకెళ్ళేవారు. అనేక మంది విద్యార్థులు, మురబ్బీలు కూడ ఈ విషయాన్ని నాకు వ్రాసారు: మరల ఇలా అనేవారు మా ఇంటికి వచ్చి మీకు ఇష్టమైన పుస్తకాన్ని బహుమతిగా తీసుకెళ్ళగలరు. అదే నా తరుపున మీకు బహుమానం. జామిఅ అహ్మదియ్య ఒక అసాధారణ వ్యవస్థ. దాని పట్ల ఖలీఫతుల్ మసీహ్‌కి చాలా ఆకాంక్షలు ఉన్నాయి. అందుకే ఈ వ్యవస్థతో అనుసంధానమైన వారందరు విజ్ఞాన పరముగా చాలా ఉన్నత విద్యను అభ్యసించాలి, మరల మర్వాన్ గారు ఇలా వ్రాసారు: అర్జెంటినా బయలు దేరుటకు ముందు నేను ముందుగా తెల్పినట్లుగా అక్కడి భాషపై పట్టు సాధించాలని ప్రత్యేకముగా చెప్పారు. స్పేయినీస్ బాషలో నీ వ్యాసాలు ప్రచురితం కావాలి. నాకు లేఖలు వ్రాస్తు నాతో సంప్రదింపులు జరుపుము అని కూడ చెప్పారు. ఉత్తరాలు వ్రాయడంలో నేను అలసత్వంను ప్రదర్శించినచో వారే స్వయముగా ఉత్తరం వ్రాసి సంప్రదింపులు కొనసాగించమని సూచించేవారు.

అల్లాహ్ తాలా వారిపై దయా, కరుణాను కురిపించుగాకా, కుటుంబ సభ్యులకు, పిల్లలకు, వారి వంశస్తులకు సహనం ఓర్పును అనుగ్రహించుగాకా!, వారి వలే ఖిలాఫత్ పట్ల విధేయత ప్రదర్శిస్తూ, జమాఅత్‌లో ముడిబడి ఉండును గాకా!

నమాజ్‌ల తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను.

(2వ పేజి తరువాత) ........

వారు (అ) ఫాతిహా సూరకు రాసిన వివరణలను గత 14 వందల సంవత్సరాలలో వారు అందులో వ్రాసిన నూతన సత్యాలను వివరించిన ఆంశాలను ఎవరు వివరించలేదు. ఈ విషయమును గూర్చి హుజూర్ (అ) 1900 సంవత్సరములో జులైలో పీర్ మెహర్ అలీ షా గోలిడ్వి గారికి విసిరిని సవాలును ఇక్కడ తెలుపడం మంచిదని నేను భావిస్తున్నాను. ఆ చాలెంజ్‌లో భాగంగా వారు (అ) ఇలా సూచించిరి. లాహోర్‌లో ఒక సమావేశాన్ని నిర్వహించి చిట్టిలా ద్వారా ఏవైన నలువై ఖుర్‌ఆన్ సూక్తులను ఎంపిక చేసుకొని వాటిని నవ సత్యాలను విశిష్టతలను స్వచ్ఛమైన మరియు స్పష్టమైన అరబి భాషలో ఏడు గంటలలోనే వ్రాయాలి. వారు ఈ రకమైన పోటిని స్వీకరించ కుండానే, ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే లాహోర్‌కు వచ్చేసి సంవాదనలు జరుగుతాయని ప్రకటించినారు. అంతేగాకా సవాలు విసిరిన వారు లాహోర్‌కు రాలేదని తిరిగి వెళ్ళిపోయి అనవసరపు ప్రచారం చేసినారు.

హుజూర్ (అ) పీర్ సాహెబ్ గారి మోసాన్ని మరియు పోటి నుండి పారిపోయిన అంశాలను వివరిస్తూ ఇంట్లో కూర్చునే వివరణాత్మక నోట్స్ రాసేందుకై పోటికి ఆహ్వానించినారు. మరియు డిసెంబర్ 15, 1900 సంవత్సరం నుండి 70 రోజులలో స్వచ్ఛమైన అరబి భాషలో సూరహ్ పాతిహాకు వివరణ వ్రాయాలని అందుకై అరబ్‌యేతర మరియు అరబ్ పండితుల సహాయమును సైతం తీసుకోవచ్చునని తెల్పినారు.

పోటిగా వివరణ వ్రాసిన తరువాత దానిని ముగ్గురు ప్రఖ్యాత అరబ్ సాహిత్యవేత్తలు వారి వివరణ సంపూర్ణ స్వచ్ఛం, మరియు స్పష్టమైన సకల విశిష్టతలను కలిగి ఉందంటే నేనువారికి 500 రూపాయలు బహుమానముగా ఇవ్వడంతోపాటు నా పుస్తకాలన్నింటిని కాల్చివేసి వారి బైఅత్ చేస్తాను. అదే ఫలితము మరోలా ఉంటే అనగా 70 రోజులలో ఏమి వ్రాయలేక పోతే నాకు బైఅత్ తీసుకోవలసిన అవసరం కూడ లేదు. మరియు వారి నుండి ఎటువంటి నష్టపరిహారమును ఆశించను. అయితే వారు పీర్ అయ్యి ఉండి కూడ నిస్సుగ్గుగా అబద్దము ఆడినాడని మాత్రమే నిరూపిస్తాను.

ఈ ప్రకటనతో అల్లాహ్ తాలా దయ ప్రత్యేక సహాయముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫిబ్రవరి 23, 1901కు " ఏజాజుల్ మసీహ్ " పేరుతో స్వచ్ఛమైన స్పష్టమైన అరబి భాషలో సూరహ్ ఫాతిహా వివరణను ప్రచురించినారు. కాని పీర్ మెహర్ అలి షా ఇంట్లో ఉండి కూడ పోటిగా వివరణ వ్రాయలేక పోయారు. ఇలా వారు తమ పరాజయాన్ని అజ్ఞానాన్ని మరియు అసత్యాన్ని అంగీకరించినారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ దైవ ప్రసాదిత ఖుర్‌ఆన్ విజ్ఞానాన్ని తమ సత్య చిహ్నముగా ఇస్లాం పండితుల ముందు ఉంచినారు. దీనికి ఉదాహరణ వారి పుస్తకము అంజామే ఆథమ్ లో ఇలా గలదు.

" వ్యతిరేకులు కూడ నాకు పోటిగా ఏదైనా ఖుర్‌ఆన్ సూక్తికి వివరణ వ్రాయండి, ఒక చోట ముఖాముఖిగా కూర్చొని చిట్టిలతో ఖుర్‌ఆన్ యొక్క మొదటి ఏడు సూక్తులకు వివరణ వ్రాస్తాను. మరియు నా వ్యతిరేకులు కూడ వ్రాయాలి. ఒకవేళ నా వివరణ అన్ని విధాలుగా నా వ్యతిరేకులపై ఉన్నతముగా లేకపోతే నేను అసత్యవంతుడిని ." ( అనుబంధము అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 304).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ విజ్ఞాన నిధిని అందించినాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్‌ఆన్ యొక్క వాస్తవ రూపాన్ని ప్రపంచానికి తెల్పిన విధానం ప్రశంసనీయం. ఇదే విషయాన్ని మిత్రులేగాక శత్రువులు సైతం అంగీకరించినారు. వాస్తవమేమనగా మసీహ్ మౌవూద్ గురించి వారు ఖుర్‌ఆన్‌ను (విశ్వాసాన్ని ) కృతికా నక్షత్రము నుండి భూమిపైకి తీసుకవస్తారని హదీస్‌లలో ఉన్న దృశ్యాలను ప్రపంచము వారి ద్వారా చూపింది.

సర్వ మానవాళి ఆ బోధనలను అనుసరించాలని దానిని అమితముగా ప్రేమించాలని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పదే పదే ఉపదేశించారు. కిష్తిహ్ నూహ్ పుస్తకములో వారు ఇలా తెల్పుచున్నారు. "మీరు జాగ్రత వహించండి!. అల్లాహ్ బోధనలకు మరియు ఖుర్‌ఆన్ ఆదేశాలను వ్యతిరేకముగా ఒక్క అడుగైన వేయకుము. వాస్తవ పరిపూర్ణ ముక్తి మార్గాలన్నింటిని పవిత్ర ఖుర్‌ఆన్ మాత్రమే చూపింది. కనుక మీరు ఖుర్‌ఆన్ కరీంను భక్తి శ్రద్ధలతో చదువండి. ఖుర్‌ఆన్ ఆదేశాల నుండి ఎవరైనా ఏ ఒక్క ఆదేశమునైన విడిచిపెడితే వారు మోక్ష మార్గాన్ని స్వయముగా తన హస్తాలతో మూసినవాడవుతాడని ఖచ్చితముగా తెల్పుచున్నాను. మీరు మరెవ్వరిని ప్రేమించనంతగా ఖుర్‌ఆన్‌ను ప్రేమించండి. అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి ఇలా తెల్పినాడు. అల్ ఖైర్ కుల్లుహు ఫిల్ ఖుర్‌ఆన్. అనగా సకల శుభములన్నియు ఖుర్‌ఆన్ గ్రంథములోనే ఉన్నాయి. ఇదే సత్యము. ఈ గ్రంథానికి తప్ప మరొక గ్రంథానికి ప్రాముఖ్యతనిచ్చే వారిపై విచారం. మీ సమస్త మేలు, మోక్ష మార్గం ఖుర్‌ఆన్‌లోనే ఉన్నది. ఖుర్‌ఆన్‌లో మీకు అవసరం గల ప్రతి ధార్మిక అంశం గలదు. ప్రళయ దినము నాడు మీ విశ్వాసాన్ని ధృవీకరించునది మరియు నిరాకరించునది కూడ ఈ ఖుర్‌ఆన్ గ్రంథమే. అల్లాహ్ తాలా మీకు ఖుర్‌ఆన్ కరీం వంటి గొప్ప గ్రంథాన్ని ప్రసాదించి మీకు ఎంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన ఈ గ్రంథము క్రైస్తవులకు ఇచ్చి ఉంటే వారు సర్వనాశనం అయ్యేవారు కాదు. మీకు ప్రసాదించబడిన ఈ వరము, మార్గదర్శకము యూదులకు తౌరాత్‌కు బదులు ప్రసాదించబడినచో వారిలో కొన్ని వర్గాలు ప్రళయదినాన్ని తిరస్కరించి ఉండేవికావు. కావున మీకు ఇవ్వబడిన ఈ బహుమానాన్ని గౌరవించండి. ఇది చాలా ప్రియమైనది మరియు ఇదే గొప్ప సంపత్తి. పవిత్ర ఖుర్‌ఆన్ కరీం ఈ ప్రపంచానికి రాకపోయినచో ప్రపంచం ఒక కుళ్ళిన మాంసం వలే అపరిశుభ్రముగా ఉండేది. ఖుర్‌ఆన్ కరీం ముందు ఏ మార్గదర్శక సూత్రాలు పనికి రావు. "(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26-27).

ఇదే గాకా హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అమితమైన ప్రేమను కూడ మనము చూడవచ్చును. ప్రవక్త (స) ను ప్రేమించడం వారి ఆత్మకు ప్రశాంతతనిస్తుంది. ఇందులో నిత్యం మునిగి ఉండేవారు. వారి జీవిత ప్రతి క్షణం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలోనే గడిచింది. ప్రవక్త (స) ను ప్రేమించడంలో వారి (అ)కి ఎవరు సాటి రారు, లేరు. ఇదే విషయాన్ని వారు ఒక పద్యములో ఇట్లు తెల్పినారు.

బ దజ్ ఖుదా బ ఇష్కె ముహమ్మద్ ముఖమ్మరమ్,

గర్ కుఫ్ర ఈం బవద్‌ఈ బ ఖుదా సఖ్త్ కాఫిరమ్.

అనగా అల్లాహ్ తాలా తర్వాత నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనే అధికముగా ప్రేమిస్తున్నాను. ఇలా ప్రవక్తను ప్రేమించడం ఒకవేళ అవిశ్వాసమైనచో అల్లాహ్ ప్రమాణం ! నేనే అందరి కన్న పెద్ద అవిశ్వాసిని.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రేమించినట్లుగా ప్రపంచములో ఏ మానవుడు మరొక వ్యక్తిని ప్రేమించలేదు. ఈ సత్యప్రేమియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమితముగా ప్రేమించినాడు. ఎందుకంటే ప్రవక్త (స) ను ప్రేమించకుండా దైవ ప్రసన్నత మరియు మోక్షము లభించదని వారు (అ) మనస్పూర్తిగా నమ్మేవారు. నమ్మడమే గాకా స్వానుభవంతోఈ విషయాన్ని తెలుసుకున్నారు. అంతేగాదు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రతిరూపమని , పరిపూర్ణ మానవుడని, గొప్పతనం, వైభవములోనూ, ధైర్యంలోనూ, విజ్ఞానంలోనూ ఆ దైవ ప్రేమికునికి సాటిగాని , సమానులుగాని ఎవరు లేరని స్వయముగా తెలుసుకున్నారు.

......................

అనగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల్లోను, ఔనత్యాల్లోనూ, సర్వ మానవాళి కంటే ఉన్నత శిఖరంలో ఉన్నారు. ప్రవక్త (స) వైభవము, ప్రకాశములో మరియు సౌందర్యములో, మహోన్నత వజ్ర, వైఢుర్యాల కంటే ఉత్తమమైంది. అంతేగాదు. సర్వమానవాళికి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన మేలు మరే ఇతర ప్రవక్త చేయలేదని హజ్రత్ మసీహ్ మౌవూద్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 12 NOV 2020 Issue No. 46.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అలైహిస్సలాం బలంగా నమ్మేవారు.

"నిజమైన ప్రేమికుని లక్షణం ఏమిటంటే ప్రేమికుడు ఎల్లప్పుడు తన ప్రేమికుని స్మరణలోనే మునిగి ఉంటాడు. ప్రవక్త (స) వైభవం గురించి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెల్పిన విషయాలతో వారి (అ) పవిత్ర హృదయ ఫలకం ప్రవక్త (స) ప్రేమలో ఎంతగా లీనమయ్యారంటే ఆ ప్రేమికునిపై దురూద్, సలామ్ పంపడమే వారి రాత్రింబవళ్ళు పనిగా ఉండేది. "

( సీరతుల్ మహ్ది భాగం 4, పుట 156)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దురూద్ షరీఫ్ శుభములను గురించి తమ స్వీయానుభవాలను తెల్పుచూ ఇట్లు వ్రాసిరి.: " ఒక రాత్రి నేను అత్యధికముగా దురూద్ షరీఫ్‌ను పఠించాను. ఆదే రాత్రి నేను మహోన్నతమైన కాంతి కిరణాల రూపంలో ప్రవక్త (స)ను నా ఇంటిలోకి తీసుకవస్తున్నాను. అంతేగాకా నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై పంపిన దురూద్ శుభాల ఫలితమే ఇది అని అనడాన్ని నేను విన్నాను. " ( బరాహీనే అహ్మదియ్య , రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 598)

ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఇంటి ప్రక్కన ఉన్నటువంటి మస్జిద్ ముబారక్‌లో అటు ఇటు పచార్లు చేస్తూ ఏవో పదాలను నోటిలోనే ఉచ్చరిస్తూ కన్నీరు కార్చుచుండిరి. ఆ సమయంలో వారి ఒక ప్రాణ మిత్రుడు బయటి నుండి లోనికి వెళ్లి శ్రద్ధగా వాటిని వినుటకు ప్రయత్నించగా వారు (అ) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క అనుచరుడైన హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ ప్రవక్త (స) మరణించిన సమయంలో పాడిన పద్యమును నోటిలోనే పాడుతూ కన్నీరు పెట్టుకోసాగిరి. ఆ పద్యము ఇలా గలదు.

కున్త స్సవాది లినాజిరి ఫ అమియ అలైక న్నాజిరు.
మన్‌షాఅ బ అదక ఫల్ యముత్ ఫఅలైక కున్త ఉహాజిరు.

అనగా ఓ అల్లాహ్ ప్రవక్తా! నీవే నా కనుపాపవు. నేడు నీ మరణం వలన అది గ్రుడ్డిదైపోయినది. ఇక నీవు మరణించిన తరువాత ఎవరే ఏమైపోయినా సరే నాకు మాత్రం నీ మరణ భయమే ఉండేది. అది కాస్త జరిగిపోయినది.

ఉల్లేఖించేవారు ఇట్లనిరి. మస్జిద్‌లో హత్రజ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక్కరే అటు ఇటూ పచార్లు చేస్తూ ఈ విధముగా దు:ఖించడాన్ని చూసి భయపడిపోయి నేను వారిని ఈ విధముగా అడిగాను. హజ్రత్ అసలు విషయమేమిటి?. మీకు ఏదైనా కష్టం వచ్చినదా?. అప్పుడు హుజూర్ (అ) ఇట్లు సమాధానమిచ్చిరి. ఇప్పుడు నేను హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (రజి) పద్యమును చదువుచున్నాను. ఈ పద్యము నా నోటి వెంట వచ్చి ఉంటే ఎంత బాగుండేదని బాధపడుతున్నాను."

హత్రజ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై చాలా కఠిన సమయము కూడ వచ్చినది. సకల కష్టాలను వారు చూసినారు. అనేక రకాల ఆపదలను భరించారు. దుర్ఘటణలను చూశారు. వ్యతిరేకుల ద్వారా కఠినాతి కఠినమైన పరిస్థితులు సృష్టించబడ్డాయి. అంతేగాదు. హత్యాయత్నపు వ్యాజ్యాలను కూడ ఎదుర్కొనవలసి వచ్చింది. పిల్లలు, ప్రియులు, స్నేహితులు మరియు అనుచరుల మరణాలను చూసిన వారు కేవలం తన బాధను వ్యక్త పరిచారు గాని ఎనాడు రోధించలేదు. కాని తమ నాయకుని ప్రేమలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణంను తలచుకొని అనాటి ప్రేమ పూర్వక పద్యాన్ని గుర్తుచేసుకొని వారు (అ) కన్నీరు పెట్టుకున్నారు. అంతేగాకా ఆ పద్యము నా నోటి నుండి ఎందుకు రాలేదు? అనే బాధను కూడ వెలిబుచ్చారు. (సీరతు తయ్యిబాహ్ పుట 22-23)

ఈ సంఘటణతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తమ నాయకుడు, యజమాని అయినా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఎంతటి ప్రేమాభిమానాలు ఉన్నాయెూ మనకు అర్థమవుతున్నది. నిస్సందేహముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానంలో ఇంకేవ్వరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సాటి, పోటి రాలేరని చెప్పవచ్చును.

వారి (అ) రచనల్లోను ప్రవక్త(స)పై గల ప్రేమాభిమానాలే మనకు కనిపిస్తుంటాయి. వారి(అ) నడవడికలోను ప్రవక్త (స) ప్రేమయే ప్రస్ఫుటమవుతూ దర్శనమిస్తుంది. ఇటువంటి ప్రేమాభిమానాల సంఘటనలు హుజూర్ (అ) జీవితములో మనకు కోకొల్లలుగా కనిపిస్తుంటాయి. వాటిని మనం పరిశీలించినప్పుడు మనిషి ఆశ్చర్య సాగరంలో మునిగిపోతాడు. వారు (అ) ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఇలా వ్రాసినారు.

జిస్మీ యతీరు ఇలైక మిన్ షౌకిన్ అలా
యా లైత కానత్ ఖువ్వత త్తైరానీ.

అనగా ఓనా ప్రియనాయకుడా! నా ప్రాణం ఎప్పుడో మీదై పోయింది. ఇప్పుడు నా శరీరం కూడ మీ వైపే ఎగిరి రావాలనే కోరికతో నిండి యున్నది. ఒకవేళ నాలో ఎగిరే శక్తి ఉండి ఉంటే ఎంత బాగుండేది.

అభిమానం అనేది త్యాగం, అర్పితం మరియు స్వాభిమాన రూపంలో వ్యక్త మవుతుంది. కాబట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ లక్షణాలన్నింటితో పరిపూర్ణముగా నిండి యున్నారు. కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై క్రైస్తవ పండితుల అసత్య, అపవిత్ర మరియు నిరాధార ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ వారు (అ) ఇలా తెల్పినారు.

" మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై క్రైస్తవ మిష్నరీలు లెక్కకు మించిన నిందలు వేసి తమ అబద్ధాల ద్వారా అత్యధిక ప్రాణకోటిని మార్గ భ్రష్టులను చేసినారు. వారు మన ప్రియతమ ప్రవక్త (స) గొప్పతనాన్ని పరిహసిస్తూ అవహేళన చేయడం వలన మనకు ఎన్నడు కలుగనంత బాధ కల్గింది. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నా పిల్లలందరిని, పిల్లల పిల్లలందరిని. నా స్నేహితులను, నా సహాయకులను, నా ప్రియులందిరిని నా కన్నుల ముందు హత్య చేసినను మరియు నా కాళ్ళు, చేతులు నరికివేసినను, నా కన్ను గ్రుడ్డు పీకి పారేసినను, నా కోరికలన్నింటి నుండి నన్ను దూరం చేసినను, నా సుఖ సంతోషాలన్నింటి నుండి నన్ను దూరం చేసినను వీటన్నింటిని నేను భరించగలను గాని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించినచో నేను మాత్రం భరించలేను. కావున ఓ నా ఆకాశ పరిపాలకుడా! నీవు మాపై దయజూపి నీ సహాయాన్ని అందించి ఈ మహా విపత్తు నుండి మాకు విముక్తిని ప్రసాదించుము."

(సీరత్తు తయ్యబహ్ పుట 35-36)

**నూరుల్ ఇస్లాం**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz